## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వారా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:03 | సంచిక:278 | ఆదివారం11-05-2025 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పార్లమెంట్ ప్రత్యేక సెషన్ నిర్వహించండి.. సీజ్‌ఫైర్‌పై కాంగ్రెస్

- అగ్నివీర్ మురళీనాయక్ వీరమరణం పట్ల విచారం వ్యక్తం చేశారు.
- దేశ సార్వభౌమత్వానికి భంగం కలిగిస్తే సహించేది లేదని స్పష్టం చేశారు.
- దేశ సమగ్రత విషయంలో అందరూ ఏకతాటిపైకి రావడం గొప్ప విషయమని అన్నారు.
- ఆంధ్రప్రదేశ్ మత విద్వేషాలు లేని రాష్ట్రమని అన్నారు.



దిల్లీ: భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణకు అంగీకారంపై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ప్రధాని మోదీ నేతృత్వంలో అఖిలపక్ష సమావేశం నిర్వహించి రాజకీయ పార్టీలన్నింటికి జరిగిన పరిణామాలను వివరించాలని కోరింది. పార్లమెంట్ ప్రత్యేక సమావేశాలు నిర్వహించాలని డిమాండ్ చేసింది. పహల్గాం ఉగ్రదాడి ఘటన అనంతరం గడిచిన 18 రోజులుగా జరిగిన పరిణామాలు, కలికట్టుగా తీసుకున్న నిర్ణయాలను చర్చించేందుకు సమావేశం నిర్వహించాలని ఆ పార్టీ ప్రధాన కార్యదర్శి జైరాం రమేశ్ ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు.

స్వాగతిస్తున్నా: ఒమర్ అబ్దుల్లా

భారత్– పాక్ మధ్య కాల్పుల విరమణను స్వాగతిస్తున్నట్లు జమ్మూకశ్మీర్ సీఎం ఒమర్ అబ్దుల్లా పేర్కొన్నారు. ఇదే ఒప్పందం రెండ్రోజుల ముందు జరిగి ఉంటే కొంత రక్తపాతాన్ని, కొన్ని జీవితాలను కాపాడిటనట్లయ్యేదని పేర్కొన్నారు. ఎట్టకేలకు ఇరు దేశాల మిలటరీ ఆపరేషన్ డైరెక్టర్ జనరల్స్ సరిహద్దుల్లో కాల్పుల విరమణకు అంగీకరించడం స్వాగతించదగ్గ పరిణామమని పేర్కొన్నారు. దాడుల కారణంగా జరిగిన నష్టాన్ని అంచనా వేసి ఉపశమనం చర్యలు చేపట్టాల్సిన బాధ్యత జమ్మూకశ్మీర్ అధికార యంత్రాంగం ఉందని ఒమర్ అబ్దుల్లా అన్నారు.

# దేశం కోసం ఏకమవుతాం



**జనసముద్రం న్యూస్ మే 11**

సర్వమత సమావేశంలో మాట్లాడుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు..వేదిక పైగ వర్నర్ అబ్దుల్ నజీర్, ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

'దేశమే ముందు.. మతాలు వేరైనా దేశం విషయానికొస్తే మనమంతా ఒక్కటే. భిన్నత్వంలో ఏకత్వం అనేది భారతావని బలం. మతాల మధ్య చిచ్చుపెట్టి, దేశాన్ని విచ్ఛిన్నం చేసేందుకు దాయాది దేశం సహా ఎవరు కుట్రలు చేసినా ఎదురొడ్డి తీరతాం. సాయుధ దళాలకు, కేంద్ర ప్రభుత్వానికి పూర్తి మద్దతుగా నిలుస్తాం, అంతా ఒక్కటై పని చేస్తాం' అని వివిధ మతాల పెద్దలు స్పష్టం చేశారు. దేశ సరిహద్దుల్లో ఉద్రిక్తతలు నెలకొన్నవేళ కేంద్రానికి, సాయుధ దళాలకు సంఘీభావం తెలిపేందుకు శనివారం గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అధ్యక్షతన రాజ్‌భవన్‌లో సర్వమత సమావేశాన్ని నిర్వహించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఉన్నతాధికారులు, వివిధ మతాల పెద్దలు పాల్గొన్నారు. దేశ రక్షణ, భవిష్యత్తు కోసం ప్రధాన మంత్రి, కేంద్ర ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా తామంతా అండగా ఉంటామని తీర్మానించారు.

2లో..




# సంపాదకీయం

## అరుదైన గొప్ప సినిమా 'పూలే'




'పూలే' అరుదైన గొప్ప చిత్రం. సెన్సార్ వారు మోకాలడ్డినా, పరిమిత థియేటర్లు లభించినా ఆ సినిమా విజయ యాత్రను అడ్డు కోవడం అసాధ్యం. చరిత్రను కలుషితం చేసే, వక్రీకరించే సినిమాల పరంపర సాగుతున్న దశలో 'పూలే' గొప్ప ఉపశమనం. కాచిగూడ చౌరస్తాలోని ఐనాక్స్‌లో సినిమా చూసినప్పుడు నాకు ఒక సంతోషదాయక అనుభవం ఎదురైంది. సినిమా ముగిసి దర్శకుడు అనంత్ మహదేవన్ పేరు తెరపై కనబడగానే ప్రేక్షకులు చప్పట్లు చరిచారు. స్టేజి మీద ఒక నృత్యాన్ని చక్కగా ప్రదర్శించినప్పుడు, మంచి నాటకానికీ ప్రేక్షకులు చప్పట్లు కొడతారు. అక్కడ ప్రేక్షకులు, కళాకారులతో ప్రత్యక్ష సంబంధంలో ఉంటారు. అలాగే సినిమాల్లో హత్తుకొనే డైలాగులకు, హీరో ప్రవేశానికి, అతని స్టంట్లకు చప్పట్లు కొట్టొచ్చు. కాని అలాంటి అరుదైన స్పందనకు కారణం పూలే దంపతుల పోరాటం. ఆ పోరాటాన్ని చక్కగా తెరకెక్కించింది అనంత్ మహదేవన్, ఆయన టీమ్.

'మహాత్మా పూలే' పేర 1954లో మరాఠీలో ఒక బ్లాక్ అండ్ వైట్ చిత్రం విడుదలైంది. దాన్ని హిందీలోకి కూడా డబ్ చేశారు. మరాఠీ సినిమా 'మహాత్మా పూలే కు' నేటి 'పూలే' చిత్రానికి ఒక తేడా కన్పిస్తుంది. సినిమా పేరుతోనే ఆ తేడా స్ఫురిస్తుంది. మరాఠీ చిత్రంలో జోతీరావుది ప్రధాన పాత్ర. నేటి 'పూలే' చిత్రంలో దంపతులిద్దరిదీ సమాన భాగస్వామ్యం. నిజానికి సావిత్రిబాయికి రవ్వంత ఎక్కువ ప్రాధాన్యతనిచ్చారు. ఈ సినిమా మొదటి సీన్ సావిత్రిబాయితో ప్రారంభమవుతుంది. ఆమె మృతితో సినిమా ముగుస్తుంది. పూలే దంపతులు స్త్రీ విద్యకు అధిక ప్రాధాన్యతనిచ్చారు. అనంత్ మహదేవన్ స్త్రీ విద్య పట్ల పూలే దంపతుల దృఢ నిశ్చయాన్ని, తెగువను చక్కగా చూపారు. జోతీరావు పూలే 1890లో మరణించారు. దానికి ముందే పక్షవాతం వల్ల ఆయన కుడి కాలు, కుడి చేయి చచ్చుబడ్డాయి. ఆ దశ నుండి తాను చనిపోయే దాక సావిత్రిబాయి సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టారు. 1897, మార్చి 10న సావిత్రిబాయి చనిపోయారు.

19వ శతాబ్దంలో మహిళలు ఇంటి నుండి బయటికి అడుగు పెట్టడమే పాపంగా భావించే వారు. ఆరోజుల్లో సావిత్రిబాయి, ఆమె స్నేహితురాలు ఫాతిమా చూపిన ధైర్యం అసమానం. మహిళల అణిచివేత హిందువుల్లోనే కాదు, ముస్లింలలో కూడా ఉందని, మత పెద్దలు ఆచరణలో ఖురాన్ బోధనలను వక్రీకరి స్తున్నారని చూపెట్టడంలో దర్శకుడు మెలుకువ చూపాడు. పూలే దంపతులు స్త్రీ విద్య కోసం వెలిగించిన కాగడా దేశమంతటా వెలుతురు పరిచింది. ఆ పాయింట్ మీద సినిమా ముగుస్తుంది.

పూలే స్వాతంత్ర్య పోరాటంలో భాగస్వామి కాలేదన్న విమర్శకు కూడా దర్శకుడు తగిన విధంగా సమాధానం ఇచ్చాడు. విద్య విషయంలో సైతం బ్రిటిష్ పాలకుల చిత్తశుద్ధిపై పూలేకు పెద్ద నమ్మకం లేదు. వారు భారతదేశాన్ని దోచుకోవడానికి వచ్చారని సినిమాలో చాలాసార్లు పూలే చేత చెప్పించారు.

పూలేను నాస్తికుడని చెప్పలేము. అదే మాట సావిత్రిబాయి చేత చెప్పిస్తాడు దర్శకుడు. పూలే ఆంగ్లేయుల ఏజెంట్ అని, శూద్రులకు ఆంగ్ల భాష నేర్పించి సంస్కృతానికి ప్రమాదం తెచ్చిపెడుతున్నారని బ్రాహ్మణులు వాపోతారు. ఒక సన్నివేశంలో సావిత్రిబాయి ఎవరైనా డాక్టర్, ఇంజనీర్ కావాలంటే సంస్కృత భాషతో సాధ్యమౌతుందా అని ప్రశ్నిస్తుంది. జోతిబా సంస్కృత భాషను పరాయి భాషగా భావించాడు. తెలుగులో వ్యావహారిక భాషా ఉద్యమానికి అద్యుడు గిడుగు రామ్మూర్తి, కాగా మరాఠీలో ఆ పని ఆయన కంటే ముందే పూలే చేపట్టారు.

బ్రాహ్మణుడు లేకుండా జరిగే పెళ్లిపై బ్రాహ్మణులు భౌతిక దాడి చేస్తారు. కోర్టుకు ఎక్కుతారు. హిందూ ధర్మ శాస్త్రాలకు భిన్నంగా జరిగే పెళ్లి పెళ్లే కాదని వాదిస్తారు. చివరికి అలాంటి పెళ్ళిళ్ల వల్ల తమకు చేరాల్సిన డబ్బు చేరడం లేదని, సాంప్రదాయం ప్రకారం ఆ డబ్బునయినా ఇప్పించమని న్యాయస్థానాన్ని అడుగుతారు. పూలే జోక్యం చేసుకొని పిటీషన్‌దారు న్యాయవాదిని "మీరు రోజూ గడ్డం చేసుకుంటారు. గడ్డం మీరే చేసుకున్నారు సరే, ఆ డబ్బు సాంప్రదాయం ప్రకారం క్షురకులకు ఇస్తున్నారా?" అని ప్రశ్నిస్తారు. ఆ ప్రశ్న విన్న న్యాయమూర్తి కేసు కొట్టేస్తారు.

రాజ్యాంగం ప్రకారం షెడ్యూల్ కులాల జాబితాలో చేర్చిన వారిని ఇప్పుడు దళితులు అని అంటున్నారు. పూలే తన రచనల్లో శూద్రులు, అతిశూద్రులు అన్నారు. సినిమాలో మాత్రం సావిత్రిబాయి సోదరులందరూ దళితులే అని అన్నట్లు చెప్పారు.

అంబేద్కర్ అనుయాయులమని చెప్పుకునేవారు తరచూ ఒక గందరగోళాన్ని ప్రదర్శిస్తుంటారు. అంబేద్కర్‌ను దళితుల నాయకుడిగా, పూలేను వెనుకబడిన కులాల నాయకుడిగా చూపెట్టారు. అది వాస్తవ విరుద్ధ భావన. పూలే సామాజిక దోపిడీకి వ్యతిరేకంగా పోరాడారు. దళితులు, ఇతర వెనుకబడిన వర్గాలు వేర్వేరు అన్న భావన ఆయన రచనల్లో, ఉద్యమంలో కనిపించదు. సినిమాలోనూ ఆ జాగ్రత్త తీసుకున్నారు.

మానవ హక్కుల కోసం పూలే దంపతులు చేసిన పోరాటాన్ని సంభాషణ రూపంలో సినిమాలో చక్కగా చూపెట్టారు. ఫ్రెంచి విప్లవం, అమెరికాలో లింకన్ బానిస విధానాన్ని రద్దు చేయడం వంటి ప్రస్తావనలు తెచ్చారు. అలాంటి పోరాటాలు చేసి విజయం సాధించిన వివిధ దేశాల ఉద్యమాలను ప్రస్తావిస్తారు. ప్రపంచ ఉద్యమాలపై అవగాహనలో సావిత్రిబాయి వెనుకబడలేదని చూపెట్టారు. పూలేపై ప్రముఖ జీవిత చరిత్రల రచయిత ధనంజయ కీర్ రాసిన పుస్తకంలోని అంశాలు కూడా సినిమాలో కనిపిస్తాయి. చారిత్రక ఇతివృత్తాలను, జీవిత చరిత్రలను సినిమాగా తీస్తున్నప్పుడు భావోద్వేగ సన్నివేశాలను సృష్టించడం పరిపాటి. అయితే అవి మూల కథను దెబ్బతీసేవి కావడం. ఆ విషయంలో దర్శకుడు చాలా జాగ్రత్తలు తీసుకున్నారు.

ఈ సినిమా గురించి సాధారణ ప్రేక్షకుడికి చెప్పే నటీనటులు ఎవరు? హీరో ఎవరు? హీరోయిన్ ఎవరు? అని అడుగుతున్నారు. ఈ సినిమాలో గోవిందరావు పూలే పాత్రను మినహాయిస్తే పాపులర్ నటీనటులు ఎవరూ లేరు. రూ.వందల కోట్లు హీరోలకు పారితోషకంగా చెల్లిస్తే ఇక సినిమాకు మిగిలేదేముంది! మట్టి తప్ప. కథా బలం లేకుండా టెక్నాలజీతో చేయగల జిమ్మిక్కులపై ఆధారపడిన, తీసిన బరువైన హీరోల సినిమాలు కూడా బాక్సాఫీస్ దగ్గర నేడు చతికిలబడుతున్నాయి. బడా కార్పొరేట్ కంపెనీలు ఈ రోజుల్లో సినిమాలు నిర్మిస్తున్నాయి, ప్రదర్శిస్తున్నాయి. ఆ సినిమాలు అతిపెద్ద లాభాలు రాకపోయినా ప్రజలను నిద్రపుచ్చుడంలో, మతపర భావోద్వేగాలను రెచ్చగొట్టడంలో మాత్రం అలాంటి సినిమాలు చాప కింద నీరు లాంటి పాత్ర పోషిస్తున్నాయి. కార్పొరేట్లకు అంతకంటే కావాల్సింది ఏముంది? సినిమా ముగింపులో భారతీయులు భావోద్వేగాలకు ఎంతగా లోనవుతారో జోతిబా చేత చెప్పించారు. ఈ దేశంలో కులం, మతం పేరుతో జనాన్ని రెచ్చగొట్టడం చాలా సులభం. ఆ పనే ఇప్పుడు జరుగుతున్నది. భవిష్యత్ లోనూ జరుగుతుంది-అంటూ జోతిబా చెప్పినప్పుడు కూడా థియేటర్‌లో కాసిన్ని చప్పట్లయినా వినిపించడం శుభసూచకం, ఆశావహం.

# అమయాకులను ఊచకోత కోయమని ఇస్లాం చెప్పిందా?

**ఇస్లాం పేరుతో ఉగ్రవాదాన్ని ఎగదోస్తున్న పాక్**

**భారత్‌లో మత విద్వేషాలకు పాక్ కుట్ర**

**పహల్గామ్ దాడికి భారత్ ధీటైన జవాబిస్తోంది**

**ఉర్దూ జర్నలిస్టుల కార్యక్రమంలో ఓవైసీ హెచ్చరిక**

పహల్‌గామ్‌లో జరిగిన ఉగ్రదాడి తర్వాత భారతదేశ వ్యాప్తంగా పాకిస్థాన్‌పై ఆగ్రహ జ్వాలలు వెల్లువెత్తుతున్నాయి. ఈ క్రమంలోనే భారత్.. ఆపరేషన్ సింధూర్‌ని చేపట్టి పాక్‌లో ఉన్న ఉగ్రవాద స్థావరాలపై దాడి చేసింది. దీంతో ఇరు దేశాల మధ్య యుద్ధ వాతావరణం నెలకొంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌పై ఎంఐఎం ఎంపి అసదుద్దీన్ ఓవైసీ తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఇస్లాం పేరుతో

పాక్ ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తోందని ఆయన మండిపడ్డారు. బషీర్ బాగ్ ప్రెస్ క్లబ్‌లో తెలంగాణ ఉర్దూ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ జర్నలిస్ట్ అవార్డుల ప్రదానోత్సవం కార్యక్రమంలో ఒవైసీ పాల్గొన్నారు.భారత్‌ను మతప్రాతిపదికన విభజించాలని పాక్ ప్రయత్నిస్తోందని అన్నారు. భారత్‌లో 23 కోట్ల మందికిపైగా ముస్లింలు ఉంటున్నారని.. హిందూ, ముస్లింల మధ్య ఘర్షణను పాక్ కోరుకుంటుందని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ద్విజాతి సిద్ధాంతాన్ని మా పూర్వీకులు తిరస్కరించారని ఓవైసీ అన్నారు. ద్విజాతి సిద్ధాంతంపై ఏర్పడిన పాకిస్థాన్.. ఆఫ్ఘనిస్థాన్‌పై ఎందుకు దాడి చేస్తోందని, ఇరాన్ సరిహద్దుల్లో ఎందుకు బాంబులు వేస్తోందని, ఆఫ్ఘన్లు, ఇరానియన్లు ముస్లింలు కాదా? ఆయన ప్రశ్నించారు. పాకిస్తాన్ మాటిమాటికి మజాక్ చేస్తోందని, పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ వెనక్కి తగ్గదని ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అన్నారు. అమాయకులను, చిన్న పిల్లలను చంపమని ఇస్లాం చెప్పలేదన్నారు. భారత్‌లోని హిందువులు, ముస్లింల మధ్య విద్వేషాలు సృష్టించేందుకు పాకిస్తాన్ ప్రయత్నిస్తోందని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు ఇవ్వడానికి కూడా సిద్ధంగా ఉన్నారని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు.ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తోందని, పహల్గామ్‌లో అతికిరాతకంగా అమాయక ప్రజలను హతమార్చిందని విమర్శించారు. అందుకు ప్రతీకారంగా ఆపరేషన్ సిందూర్‌తో భారత సైనికులు సరైన సమాధానం ఇస్తున్నారని, పాక్ భారీ మూల్యం చెల్లించక తప్పదని అన్నారు. దేవుడి దయ వల్లే మనమందరం భారత్‌లో జన్మించామని, పవిత్ర మాసంలో చిన్నపిల్లలు, అమాయకులను చంపే పాక్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదని అన్నారు. మాయకులను, చిన్నపిల్లలను చంపాలని ఇస్లాం చెప్పలేదని, ఇస్లాం పేరుతో పాక్ అసత్య ప్రచారం చేస్తోందని మండి పడ్డారు. పాక్ దాడులపై భారత్ వెనక్కి తగ్గేది లేదని, భారత ముస్లింలు దేశం కోసం ప్రాణాలు అర్పిస్తారని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ మనదేశంలోని సామాన్యులను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతోందని, దానికి తగిన మూల్యం చెల్లిచుకుంటుందని ఒవైసీ అన్నారు. భారత జవానులకు మద్దతుగా మనమందరం ఉండాలని అసదుద్దీన్ ఒవైసీ పేర్కొన్నారు. చచ్చే వరకు భారత భూమి కోసమే బ్రతకాలని ఎమోషనల్ అయ్యారు. ఈభూమ్మీద పుట్టడం మన అదృష్టమని అన్నారు. పాకిస్తాన్ ఆర్మీ జనాలను టార్గెట్ చేస్తూ దాడులకు పాల్పడుతుందని, దానికి తగిన మూల్యం చెల్లించుకుంటుందని ఎంపీ అన్నారు. పాకిస్తాన్ దాడి చేస్తే భారత్ ఏమాత్రం వెనక్కి తగ్గదు. ఇస్లాం పేరుతో పాకిస్తాన్ మారణహోమం సృష్టిస్తుంది. అమాయకులను, చిన్న పిల్లలను చంపే పాకిస్తాన్‌కు ఇస్లాం పేరు పలికే అర్హత లేదు. అమ్మ కడుపులో నుండి ఈ భూమిపై పడినప్పుడు.. చచ్చే వరకు ఈ భూమి కోసమే బ్రతకాలి' అని ఎంఐఎం పార్టీ అధినేత అసదుద్దీన్ ఒవైసీ అన్నారు.

## మే 27నే కేరళకు నైరుతి రుతుపవనాలు



ఈసారి దేశంలోకి నైరుతి రుతుపవనాలు అంచనాల కంటే ముందే ప్రవేశించనున్నాయి. సాధారణంగా జూన్ 1 నాటికి రుతుపవనాలు కేరళలోకి ప్రవేశించడం ద్వారా దేశమంతటా వర్షాలు మొదలవుతాయి. జులై 8 నాటికి ఇవి దేశమంతా విస్తరిస్తాయి. మళ్లీ వాయవ్య భారతం నుంచి సెప్టెంబరు 17తో రుతుపవనాల ఉపసంహరణ మొదలై అక్టోబరు 15 నాటికి ముగుస్తుంది. ప్రస్తుతం ఇవి జూన్ 1 కంటే ముందుగా మే 27న కేరళను తాకే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ శనివారం ప్రకటించింది.

గతేడాది మే 30న రాగా.. 2023 జూన్ 8న, 2022 మే 29న దేశంలోకి ప్రవేశించాయి. ఈ సీజన్‌లో సాధారణం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది. భారత ఉపఖండంలో సాధారణం కంటే తక్కువ వర్షాలు కురిసే ఎల్‌నినో పరిస్థితుల అవకాశాన్ని సైతం తోసిపుచ్చింది. మన దేశంలో 52% నికర సాగు భూమికి ఇప్పటికీ వర్షపాతమే ప్రధాన ఆధారం. దేశ మొత్తం వ్యవసాయ ఉత్పత్తిలో ఈ సాగు భూమి నుంచి ఏకంగా 40% దిగుబడి వస్తుంది. అందుకే భారత ఆహార భద్రత, ఆర్థిక స్థిరత్వంలో నైరుతి రుతు పవనాలు కీలక పాత్ర పోషిస్తాయి. దేశవ్యాప్తంగా తాగునీరు, విద్యుత్ ఉత్పత్తికి కీలకమైన జలాశయాలను తిరిగి నింపడానికి, దేశ జీడీపీకి 18.2 శాతం తోడ్పాటుకు ఇది ఎంతో ముఖ్యం.

## భారత్‌తో ఉద్రిక్తతల వేళ.. పాక్ నెత్తిన 'బలోచ్' కుంపటి

భారత్‌ను రెచ్చగొడుతూ భంగపాటుకు గురవుతున్న పాకిస్థాన్ నెత్తిన మరో పిడుగు పడింది. దశాబ్దాలుగా ఆ దేశానికి కొరకరాని కొయ్యగా మారిన బలోచిస్థాన్ వేర్పాటువాద ఉద్యమం.. తాజా ఉద్రిక్తతల వేళ మరింత తీవ్రమైంది. తాజాగా అక్కడ ఓ పట్టణాన్ని బలోచ్ లిబరేషన్ ఆర్మీ స్వాధీనం చేసుకోవడంతో దాయాదికి స్వదేశంలోనే సవాల్ ఎదురైంది.

బలోచిస్థాన్ ప్రావిన్స్‌లో గల కాలత్ జిల్లా మంగోచర్ పట్టణాన్ని తాము స్వాధీనం చేసుకున్నట్లు బలోచ్ లిబరేషన్ ఆర్మీ (బీఎల్‌ఏ) శనివారం ప్రకటించింది. అంతేగాక, బలోచిస్థాన్ వ్యాప్తంగా 39 ప్రాంతాల్లో మెరుపు దాడులు చేశామని వెల్లడించింది. ఈ ఆపరేషన్ ఇంకా కొనసాగుతోందని, మిలిటరీ కాన్వాయ్‌లపై దాడులు చేస్తామని హెచ్చరించింది. ఇప్పటికే కొంతమంది స్థానిక పోలీసులను బందీలుగా తీసుకున్నట్లు తెలుస్తోంది. పోలీసు స్టేషన్‌ను తమ నియంత్రణలోకి తీసుకున్న బీఎల్‌ఏ.. రహదారులను దిగ్బంధించింది.

ఆపరేషన్ సిందూర్‌లో హతమైన టాప్ టెర్రరిస్టులు వీళ్లే.. వివరాలు వెల్లడి..!

అయితే, బలోచ్ రెబల్స్ ప్రకటనపై పాక్ ప్రభుత్వం నుంచి ఇంకా అధికారిక ప్రకటన రాలేదు. ఇదిలా ఉండగా.. శుక్రవారం కూడా పాక్ ఆర్మీ సిబ్బందిపై తిరుగుబాటుదారులు దాడి చేయగా.. 22 మంది సైనికులు మరణించినట్లు వార్తలు వచ్చాయి. దీనిపైనా ఎలాంటి అధికారిక సమాచారం లేదు. భారత్‌తో ఉద్రిక్తతలు కొనసాగుతున్న సమయంలో.. బలోచ్‌లో ఈ ఘటనలు చోటుచేసుకోవడం పాక్‌ను ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

పాకిస్థాన్‌లోని బలోచిస్థాన్ ప్రావిన్సులో చమురు, బొగ్గు, బంగారం, రాగి, సహజ వాయువు తదితర వనరులు పుష్కలంగా ఉన్నాయి. వీటి ఆదాయం పాక్ ఖజానా నింపుతోంది. అయితే, దేశ వ్యవసాయ యోగ్య భూమిలో ఆ రాష్ట్ర వాటా కేవలం 5 శాతం మాత్రమే. అక్కడ కఠినమైన ఎడారి వాతావరణం ఉంటుంది. పేదరికం కూడా ఎక్కువే. జనాభా తక్కువగా ఉండటంతో అభివృద్ధికి దూరమైంది. ఫలితంగా రాజకీయ అనిశ్చితి నెలకొని.. వేర్పాటువాదులు శక్తిమంతమయ్యారు. ప్రత్యేక దేశంగా ఏర్పడాలని ఇక్కడి ప్రజలు కొన్ని దశాబ్దాలుగా పోరాడుతున్నారు.

# దేశం కోసం ఏకమవుతాం

అనవసర ఉద్రిక్తతను నివారించాం.

'పహల్గాంలో 26 మంది పర్యాటకుల ప్రాణాలను తీసిన ఉగ్రవాదుల అనాగరిక చర్యను ప్రపంచమంతా ఖండించింది. ఆ దాడికి ప్రతిస్పందనగా పాకిస్థాన్‌లోని 9 ఉగ్రవాద స్థావరాలపైనే కచ్చితమైన దాడులు చేశాం' అని గవర్నర్ పేర్కొన్నారు. సాయుధ దళాలు ధైర్యం, వ్యూహాత్మకత, సంయమనంతో స్పందించాయని చెప్పారు. పాకిస్థాన్ సైనిక స్థావరాలు, మౌలిక సదుపాయాలపై ఎక్కడా భారత్ దాడి చేయలేదని గుర్తుచేశారు. అనవసర ఉద్రిక్తతను నివారించేలా, నిర్ణయాత్మకంగా 'ఆపరేషన్ సిందూర్'ను అమలు చేసిన విధానం మన బలాన్ని, బాధ్యతను ప్రదర్శించిందని ప్రశంసించారు. వీర జవాన్ల త్యాగాన్ని, అంకితభావాన్ని రాష్ట్ర ప్రజలు గౌరవిస్తున్నారని తెలిపారు. హాజరైన వివిధ మతాల ప్రతినిధులు

దేశం కోసం కలిసి నడవాలి

'సైద్ధాంతిక విభేదాలుండవచ్చు. కానీ, దేశం విషయానికొచ్చేసరికి కుల మతాలు, ప్రాంతాలకు అతీతంగా అందరూ ఏకమై అడుగు వేయాల్సిన బాధ్యత మనపై ఉంది' అని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు. 'సరిహద్దుల్లో ఐదారు రోజులుగా నెలకొన్న తీవ్ర ఉద్రిక్తతల నివారణలో త్రివిధ దళాలు వీరోచితంగా పోరాడాయి. దేశం కోసం పనిచేస్తా, చనిపోతే జాతీయ జెండా కప్పుకొనే చనిపోతానని పట్టుదలగా సైన్యంలో చేరిన మన తెలుగుబిడ్డ మురళీనాయక్.. పోరాటంలో వీరమరణం పొందాడు. భారత్ ఎప్పుడూ యుద్ధాన్ని కోరుకోదు. మన ప్రజలను ఇబ్బంది పెడితే మాత్రం ఉపేక్షించబోమని ఆపరేషన్ సిందూర్‌తో మరోసారి చాటాం' అని తెలిపారు.

సంఘటిత శక్తిని చాటతాం

'మన సమైక్యతను దెబ్బతీయడానికే పహల్గాంలో ఉగ్రవాదులు దాడికి తెగబడ్డారు. ప్రపంచవ్యాప్తంగా ముస్లిం దేశాలు 55 ఉంటే భారత్‌లో ఉన్న స్వేచ్ఛా వాతావరణం ఎక్కడా లేదు. భారతీయులమని మాకు గర్వంగా ఉంది. మేమంతా దేశానికి మద్దతిస్తాం' అని సమావేశంలో పాల్గొన్న ముస్లిం మతపెద్దలు చెప్పారు. 'మతోన్మాదంతో దేశంలో అశాంతి, హింసను సృష్టిస్తూ అమాయకులను పొట్టనబెట్టుకునే ముష్కరులను హింసతోనైనా సరే ఎదుర్కోవాలి. మనలో విద్వేషాలు రెచ్చగొట్టి, విడగొట్టే ప్రయత్నం చేసినప్పుడు ధర్మయుద్ధం చేసి గెలవాలి' అని హిందూ మత పెద్ద అన్నారు. మన మత సామరస్యం, సౌభ్రాతృత్వాన్ని కొనసాగించాలని, శాంతి కోసం అందరు దేవుళ్లనూ ప్రార్థిద్దామని క్రైస్తవ మత పెద్ద అన్నారు. సరిహద్దుల్లో పోరాడుతున్న సైనికులకు అండగా మనమంతా జాతీయ రక్షణ నిధి (ఎన్‌డీఎఫ్)కి విరాళాలిద్దామని సిక్కు మతపెద్ద సూచించారు. విద్రోహ శక్తుల అంతు చూస్తున్న సైన్యానికి కులమతాలకు అతీతంగా మద్దతుగా ఉంటామని బౌద్ధ సమాజ ప్రతినిధి చెప్పారు. ఉగ్రవాద వ్యతిరేక పోరుపై సామాజిక మాధ్యమాల్లో తప్పుడు ప్రచారాలు చేయొద్దని గుజరాతీ సమాజ్ ప్రతినిధి కోరారు.

## భారత సైన్యం పోరాటం అద్భుతం



ఈ హోమంలో పాల్గొన్న భక్తులందరికీ పేరుపేరునా నమస్కారం. దుర్గాప్రసాద్ స్వామీజీ చేతుల మీదుగా ఈ హోమం సిద్దిపేటలో జరగడం చాలా సంతోషంగా ఉంది.

ఉగ్రవాదాన్ని అంతం చేయాలని, భారతదేశంలో శాంతి నెలకొలపాలని దుర్గాప్రసాద్ స్వామీజీ ఆశీస్సులతో చేసే ఈ హోమం ఫలించాలని కోరుకుంటున్నాను. తెలంగాణ రాష్ట్రం సుఖ సంతోషాలతో ఎల్లప్పుడూ ఉండాలని ఆ భగవంతుని ప్రార్థిస్తున్నాను. మన సైనికులకు బలాన్ని అందించి, ఉగ్రవాదులపై విజయం సాధించాలని మనసారా ఆకాంక్షిస్తున్నాను. తెలంగాణలో ఈ భక్తి కార్యక్రమం మొట్టమొదటగా సిద్దిపేటలో ప్రారంభించడం జరిగిందని హరీశ్‌రావు పేర్కొన్నారు.

ముఖ్యంగా యువతను భక్తి మార్గంలో నడిపించడానికి, సక్రమంగా క్రమశిక్షణతో నడిచేందుకు ఈ హనుమాన్ దీక్ష ఉపయోగపడుతోంది. కొంతమంది యువత దీక్ష పట్టిన సమయంలో మండుతున్న ఎండలో చెప్పులు లేకుండా తిరుగుతుంటారు.వారు భక్తి భావాన్ని పెంపొందిస్తున్నారు. ప్రజలు చెడు మార్గాన్ని అనుసరించకుండా, మంచి మార్గంలో వెళ్లడానికి ఇలాంటి వారు స్ఫూర్తిగా నిలుస్తారు. భగవంతుని పూజిస్తూ, తల్లిదండ్రులను పూజిస్తూ, కష్టాన్ని నమ్ముకుని జీవితంలో పైకి రావాలి అని హరీశ్‌రావు అన్నారు.

ఈ రోజు సాయంత్రం సిద్దిపేట క్యాంప్ ఆఫీస్‌లో దుర్గాప్రసాద్ స్వామీజీ ఆధ్వర్యంలో భిక్ష, భజన కార్యక్రమం ఉంది. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మీ అందరినీ కోరుతున్నాను. ప్రతి సంవత్సరం కోమటి చెరువులో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. తెప్పోత్సవం అంటే ఎక్కడో విజయవాడలో లేదా ఇంకెక్కడో చూసేవాళ్లం. ఇప్పుడు కాళేశ్వరం నీళ్లతో కోమటి చెరువును నింపి, గోదావరి నీళ్లలో తెప్పోత్సవం చేసుకుంటున్నాం. ఈ సారి కూడా సిద్దిపేట కోమటి చెరువులో అద్భుతంగా తెప్పోత్సవం నిర్వహించుకుందాం అని హరీశ్‌రావు అన్నారు.

## రాబోయే మూడు రోజుల్లో తెలంగాణ లో ఓ మోస్తరు వర్షాలు



హైదరాబాద్ : తెలంగాణలోని పలు జిల్లాల్లో మూడు రోజులు తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం ప్రకటించింది. ఈ మూడు రోజుల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు సాధారణం కంటే రెండు నుంచి మూడు డిగ్రీలు తక్కువగా నమోదయ్యే అవకాశాలు ఉన్నాయని తెలిపింది. ఇవాళ పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వేగంతో ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని హెచ్చరించింది. రానున్న రెండు రోజులు కూడా గంటకు 40 నుంచి 50 కి.మీ. వేగంతో ఈదురుగాలుతో కూడిన వర్షాలు కురుస్తాయని తెలిపింది.

హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్ యాదవ్, కురువ విజయ్ కుమార్‌తో కలిసి ఆయన మీడియాతో మాట్లాడారు. అందాల పోటీలకు బీఆర్ఎస్ వ్యతిరేకం కాదన్నారు. అందాల పోటీలు ఆహ్లాదకరమైన వాతావరణంలో జరగాలని, యుద్ధ వాతావరణంలో కాదని చెప్పారు.

మిస్ వరల్డ్ పోటీలకు మూడంచెల భద్రత కల్పిస్తామని ప్రభుత్వం షెడ్యూల్ కూడా ప్రకటించింది, అత్యవసర సేవలు యుద్ధక్షేత్రంలో ఉండాలి కానీ, అందాల పోటీల్లో కాదని వెల్లడించారు. రేవంత్ పాలనలో రాష్ట్రం పిచ్చోడి చేతిలో రాయిలా మారిందని విమర్శించారు. సలహాదారులు ముఖ్యమంత్రికి ఏం సలహాలు ఇస్తున్నారో అర్థం కావడం లేదని చెప్పారు. ఆపరేషన్ సిందూర్ నేపథ్యంలో కగార్‌ను కూడా నిలిపి వేశారు. కగార్‌లో పాల్గొంటున్న బలగాలను కేంద్రం అత్యవసరంగా వెనక్కి పిలిచింది . సైన్యానికి సంఘీభావంగా దేశమంతా ర్యాలీలు జరుగుతుంటే సీఎం మాత్రం అందాల పోటీలు, క్యాట్‌వాక్ పోటీల్లో బిజీగా ఉన్నారని ఎద్దేవా చేశారు.

దేశవ్యాప్తంగా అనేక విమానాశ్రయాలు, పోర్టులను కూడా మూసి వేశారని, నిత్యావసర వస్తువుల ధరలు పెరుగుతాయని ప్రజలు ఆందోళనలతో ఉన్నారని తెలిపారు. ప్రజల భయాందోళనలు నివృత్తి చేయాల్సిన సీఎం రేవంత్ అందాల పోటీల బిజీలో ఉన్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అందాల పోటీలు రాష్ట్ర భవిష్యత్‌కు కీలకమని ఓ చీఫ్ సెక్రటరీ స్థాయి అధికారి మాట్లాడొచ్చా అని ప్రశ్నించారు. సీఎం రేవంత్ తెలంగాణ పరువును దిగజారుస్తున్నారని విమర్శించారు. పాలన అంటే చిన్న పిల్లల ఆటనా అని మండిపడ్డారు. అభినవ నీరో రేవంత్ రెడ్డి .. మన విద్యార్థులు పంజాబ్, శ్రీనగర్ నుంచి సొంత స్థలాలకు రావాలనుకుంటున్నారు. వారిగురించి ఒక్కసారైనా ఆలోచించారా అని ప్రశ్నించారు. అలో లక్ష్మణా అని ఓ వైపు రైతులు అల్లాడుతుంటే.. సీఎం రేవంత్ అందాల పోటీలు అంటూ వెంపర్లాడుతున్నారు . సీఎం ఆలోచనా విధానం మారాలి. అందాల పోటీలను తక్షణమే ఆపాలని డిమాండ్ చేశారు.

# అంగరంగ వైభవంగా శ్రీ రంగనాథ స్వామి 17వ వార్షికోత్సవ బ్రహ్మోత్సవాలు

**మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా (మే.11)**
జనసముద్రం న్యూస్ పోచారం మున్సిపల్ పరిధిలోని యంనంపేట శ్రీ గోదా రంగనాథ స్వామి సహిత శ్రీ భూనీల సమేత వెంకటేశ్వర స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్,మేడ్చల్ బి బ్లాక్ అధ్యక్షులు వేముల మహేష్ గౌడ్,పలువురు మాజీ ప్రజా ప్రతినిధులు,నాయకులతో కలసి హాజరై స్వామి వారిని దర్శించుకుని,తీర్థ ప్రసాదాలు స్వీకరించినారు.ఈ కార్యక్రమంలో కార్యనిర్వహణాధికారి ఎల్.భాగ్యలక్ష్మి,ఆలయ కమిటీ ఛైర్మన్ మంజుల శ్రీశైలం,ఆలయ ధర్మకర్తలు నల్లరాళ్ల శ్రీలత సత్యనారాయణ రెడ్డి,పూలగోని శ్రీకాంత్ గౌడ్,పత్తేపు పోశెట్టి,నునావత్ నాగార్జున,పోచారం మున్సిపల్ మాజీ పాలకవర్గ సభ్యులు మాజీ కౌన్సిలర్ సింగిరెడ్డి సాయిరెడ్డి,మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,ఘట్కేసర్ మండల్ సొసైటీ బ్యాంకు ఛైర్మన్ సింగిరెడ్డి రామ్ రెడ్డి,ఘట్కేసర్ మండల్ అధ్యక్షులు కర్రె రాజేష్,పోచారం మున్సిపాలిటీ మాజీ అధ్యక్షులు సింగిరెడ్డి శ్రీకాంత్ రెడ్డి,ఆలయ మాజీ ఛైర్మన్ పోలగోని రాజేష్ గౌడ్,పోలగోని సాయినాథ్ గౌడ్,పోలగోని ప్రభాకర్ గౌడ్,పత్తేపు శ్రీహరి,ఆకుల క్రాంతి కుమార్,సోనా ఘోష్,ఓలేటి శ్రీనివాస్,అజయ్,శిరీష,ఓలేటి శ్రీనివాస్,విజయ్,ప్రసన్న లక్ష్మీ,దాస్,రమేష్,ఉషా,కిరణ్,ఆలయ క్లర్క్ గంగుల మనిషా,కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఇటికాల కృష్ణారెడ్డి,యజ్ఞ ఆచార్యులు ఆరుట్ల ప్రేమ్ కుమార్,ఆచార్యులు,ఆలయ అర్చకులు చందన్ సాహు,గట్టు రఘురాం,చక్రవర్తుల గౌతమాచార్యులు,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వారికి కావాల్సిన ఏర్పాట్లు చలువ పందిళ్ళు,మంచినీరు,అన్నదాన కార్యక్రమం భక్తులకు ఏదీ కూడా ఇబ్బంది కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఈవో భాగ్యలక్ష్మి తెలిపారు.





# జయశంకర్ కాలనీ లో పాదయాత్ర చేసిన కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 11**
124 డివిజన్ ఆల్విన్ కాలనీ ఎల్లమ్మబండ పరిధిలోని జయశంకర్ కాలనీ లో డ్రైనేజ్ మరియు రోడ్లకు సంబంధించి సమస్యలు ఉన్నాయని కాలనీ వాసులు డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ జయశంకర్ కాలనీ లో పాదయాత్ర చేసి సమస్యలను పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ జయశంకర్ కాలనీ లో ఇటీవలే డ్రైనేజీ లైన్ నిర్మాణ పనులు పూర్తయ్యాయని కాబట్టి సీసీ రోడ్డు త్వరలో మంజూరు చేసి నిర్మిస్తామని అన్నారు. కాలనీ లో కొన్ని బ్లాక్ లకు త్రాగు నీరు ప్రెజర్ రావడం లేదని కాలనీ వాసులు కార్పొరేటర్ దృష్టికి తీసుకురాగా కార్పొరేటర్ సంబంధిత అధికారులతో మాట్లాడి కాలనీ లోని త్రాగు నీటి సమస్యను పరిశీలించి వెంటనే పరిష్కరించాలని అన్నారు. కార్యక్రమంలో మహేష్, పోశెట్టిగౌడ్, మల్లేష్, ఫారూఖ్, బాబురావు, బాగులు, మోజెస్, బాలకృష్ణ, సలీమ్, రాజమని తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామరక్ష సర్వజగత్ రక్షా



- **మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (మే.11)**
జనసముద్రం న్యూస్ జవహర్ నగర్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కె.రాజు యాదవ్ గురుస్వామి సన్నిధానం లో నిర్వహించిన హనుమాన్ పూజ,లక్ష్మీ గణపతి హోమం,హనుమాన్ చాలీసా పారాయణం కార్యక్రమానికి టిపిసిసి ఉపాధ్యక్షులు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద తదితరులు పాల్గొన్నారు.

# హుజురాబాద్ టౌన్ సిఐ కి సన్మానం

- **తమ వృత్తికి వన్నెతెస్తూ ప్రజాస్వామ్య యుతంగా ముందుకు నడుస్తూ జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన సీఐగా పేరు పొందాలి**
- **బీసీ సిటిజన్ ఫోరం నాయకుడు చందుపట్ల జనార్ధన్**



**జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 11**
తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం ఆధ్వర్యంలో ఇటీవల బదిలీపై వచ్చిన హుజురాబాద్ టౌన్ సిఐ టి.కరుణాకర్ ని బీసీ నాయకులు ఘనంగా సన్మానించినారు. ఈ సందర్భంగా తెలంగాణ బీసీ సిటిజన్ ఫోరం రాష్ట్ర నాయకులు చందుపట్ల జనార్ధన్ ,సందేల వెంకన్న మాట్లాడుతూ టి కరుణాకర్ బదిలీపై హుజురాబాద్ టౌన్ సీఐగా రావడం పట్ల హర్షాన్ని వ్యక్తం చేసినారు. ప్రజలందరికీ సమాన న్యాయాన్ని అందజేస్తూ నియమ నిబంధనలను అనుసరించి తమ విధులు నిర్వహిస్తూ శాంతిభద్రతలను కాపాడాలని కోరినారు. అదే విధంగా తమ వృత్తికి వన్నెతెస్తూ ప్రజాస్వామ్య యుతంగా ముందుకు నడుస్తూ జిల్లాలోనే ఒక ఆదర్శవంతమైన సీఐగా పేరు పొందాలని ఆశాభావం వ్యక్తం చేసినారు. చట్టబద్ధంగా న్యాయానికి ప్రతిరూపంగా నిలుస్తూ హుజురాబాద్ ప్రాంతంలోని అన్ని వర్గాల ప్రజల యొక్క ఆదరాభిమానాలను ఎల్లప్పుడూ చూరగొనాలని ఆకాంక్షించినారు. కార్యక్రమంలో హనుమాన్ దేవాలయం మాజీ ఛైర్మన్ ఆకుల సదానందం ,బీసీ నాయకులు ఉప్పు శ్రీనివాస్ ,బుడిగ జంగాల నాయకులు పూసపాటి వేణు ,బొంగోని వెంకటయ్య, తాళ్లపల్లి అమరేందర్ ,గంగిశెట్టి జగదీశ్వర్ ,దాసరి మల్లేష్ ,తదితరులు పాల్గొన్నారు.

# మిస్ వరల్డ్ పోటీల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పునరాలోచన చేయాలి



**జనసముద్రం న్యూస్ కూకట్పల్లి ప్రతినిధి మే 11**
కూకట్పల్లి దేశంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులు దృష్ట్యా హైదరాబాదులో జరుగుతున్న అందాల పోటీలు విషయంలో ప్రభుత్వం పునరా ఆలోచించుకోవాలని ..దేశ ప్రజలందరూ కూడా ఇప్పుడు ఒక రకమైన యుద్ధ వాతావరణ పరిస్థితుల్లో ఉండడం కారణంగా పరిస్థితులు సమీక్షించుకుని అందాల పోటీలు నిర్వహించడం పై ప్రభుత్వం నిర్ణయించుకోవాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు సూచించారు... ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో ప్రతి ఒక్కరం కూడా దేశానికి అండగా నిలబడాలని ..సైనికులకు, వారి కుటుంబాలకు మేమున్నామన్న ధైర్యాన్ని కల్పించే సంకల్పం వారి ముందు ఉంచేలా చూడాలని... ఈ విధంగానే ప్రభుత్వ కార్యక్రమాలు ఉండాలి కానీ ...ఇటువంటి అందాల పోటీలు నిర్వహించడం కార్యక్రమాలపై ఎక్కువ శ్రద్ధ చూపకుండా పరిస్థితులు అన్వేషించుకుని ముందుకు వెళ్లాలని కూకట్పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రభుత్వానికి సూచించారు...

# మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్




**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.11)**
జనసముద్రం న్యూస్ భువనగిరి:-హైదరాబాద్ లో రాజ్ న్యూస్ వారి విస్సా హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమం భాగంగా భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ కే ఎల్ ఎన్ ప్రసాద్ (ఎంబిబిఎస్ ఎంఎస్ జనరల్ లాప్రోస్కోపిక్ సర్జన్) రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రసాద్ మాట్లాడుతూ జిల్లా,పట్టణ మరియు పరిసర ప్రాంతాల చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తూ,ఉచితంగా మందులు పంపిణీ చేసి,సామాజిక అనేక కార్యక్రమము చేసిన సందర్భంలో నన్ను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషం ఉందని తెలిపారు.

# ఇందిరమ్మ ఇళ్ల లబ్ధి దారుల ఎంపిక పారదర్శకంగా జరగాలి

- **మానే రామకృష్ణ భద్రాచలం బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్.**



**జన సముద్రం న్యూస్ మే 10 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**
ఇందిరమ్మ ఇండ్ల మంజూరి విషయంలో అధికారులు పారదర్శకత పాటించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం బి ఆర్ ఎస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ మానే రామకృష్ణ ఒక ప్రకటన తెలియజేశారు.స్థానిక ఎమ్మెల్యే అతని అనుచరులు నియోజకవర్గంలో అన్ని మండలాలలో తమ స్వార్ధ ప్రయోజనాల కోసం లిస్టు తయారుచేసి ఆ లిస్టులే అధికారులు ఆమోదించాలని అధికారులపై ఒత్తిడి తీసికొస్తూ అధికారులని భయభ్రాంతులకు గురి చేయడం సరికాదని అన్నారు. %ా1, ా2, ా%3, అనేపేరుతో తారతమ్యం లేకుండా అర్హులైన ప్రతి పేద కుటుంబానికి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని మానే రామకృష్ణ డిమాండ్ చేశారు. ఇట్టి విషయంలో అన్ని మండలాలలో అన్ని గ్రామాలలో పర్యవేక్షిస్తామని ఎటువంటి అవకతవకలకు పాల్పడ్డా ఎంతటి వారినైనా ఉపేక్షించే పనిలేదని అధికారులు ఈ విషయంలో తగు జాగ్రత్త వహించాలని లేనియెడల ఎస్సీ, ఎస్టీ కమిషన్ మరియు న్యాయస్థానాలను ఆశ్రయిస్తానని మరల రీయంక్వైరీ చేయిస్తామని అట్టి బాధ్యులైన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకునే వరకు ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఇందిరమ్మ ఇండ్ల కేటాయింపు లో అర్హులైన తమకు న్యాయం జరగలేదని అధికార పార్టీ వారితో సహా అనేకమంది మా దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. మొన్న జరిగిన గృహ నిర్మాణ శాఖామంత్రి గారి భద్రాచల నియోజకవర్గ పర్యటనలు ప్రతి మండలంలో ప్రజల నుంచి నిరసన వ్యక్తం అవ్వడమే లబ్ధిదారుల ఎంపిక లిస్టులో ఎంత అవినీతి జరిగిందో దీనికి నిదర్శనం అని అన్నారు అట్టి విషయంలో మరలా సర్వే చేసి నిరుపేదలైన లబ్ధిదారులను ఎంపిక చేయాలని భద్రాచలం నియోజకవర్గ బి ఆర్ ఎస్ పార్టీ ఇన్చార్జ్ మానే రామకృష్ణ డిమాండ్ చేశారు.

# బిఆర్ఎస్ పార్టీతీర్థం పుచ్చుకున్న బాలయోగి.



**జనసముద్రం న్యూస్ మే 11**
బ్యూరో చి టెంపుల్ టౌన్ భద్రాచలం రెండు దశాబ్దాలకు పైగా విద్య, జర్నలిజం వృత్తిలో సేవలు అందిస్తూ, క్రీడా పరంగా సమాజానికి ఉపయోగపడుతున్న బాలయోగి బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీతీర్థం పుచ్చుకున్నారు. ప్రజాసేంవ పట్ల తనకున్న ఆసక్తితో దశాబ్దానికి పూర్వం జరిగిన జెడ్పిటిసి ఎన్నికలలో భద్రాచలం నుండి తెలుగుదేశం అభ్యర్థిగా పోటీ చేస్తున్నట్లు విస్తృత ప్రచారం కూడా జరిగింది. భద్రాచలం డివిజన్ బిఆర్ఎస్ లీడర్ శ్రీ రావులపల్లి రాంప్రసాద్ ఆధ్వర్యంలో శ్రీ బాలయోగి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.

# CPR కుటుంబాన్ని పరామర్శించిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు విట్టల్ రెడ్డి



- **పెద్దేముల్ మండల కేంద్రంలో పార్టీ యువ నాయకులు చిట్టెపు శ్రీకాంత్ రెడ్డిని పరామర్శించిన విట్టల్ రెడ్డి**

**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే11)**
కీర్తి శేష్యులు చిట్టెపు ప్రకాష్ రెడ్డి మాతృమూర్తి లక్ష్మమ్మ మరణ వార్త విని వారి ఇంటికి వెళ్ళి కుటుంబ సభ్యులను ఓదార్చి ప్రగాడ సంతాపం తెలిపిన మాజీ ఎమ్మెల్యే పైలట్ రోహిత్ రెడ్డి తండ్రి విట్టల్ రెడ్డి వీరితో పాటు పెద్దేముల్ మండలం FSCS ఛైర్మన్ ద్యావరి విష్ణువర్ధన్ రెడ్డి,బషీరాబాద్ పార్టీ అధ్యక్షుడు నర్సిరెడ్డి,మాజీ మార్కెట్ కమిటి ఛైర్మన్ వెంకట్ రెడ్డి,చందు ముదిరాజ్,చంద్రశేఖర్ రెడ్డి తధితరులు పాల్గొన్నారు.

# కోట్ పల్లి ప్రాజెక్ట్ మరమ్మతులకు 89.30కోట్లు మంజూరు

- **తాండూరు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించిన తాండూరు ఎమ్మెల్యే బుయ్యని మనోహర్ రెడ్డి**




**జనసముద్రం ప్రతినిధి తాండూరు (మే11)**
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కోట్ పల్లి ప్రాజెక్ట్ మరమ్మతులకు రూ. 89.30 కోట్లు మంజూరు అయ్యాయని అతి త్వరలో పనులు ప్రారంభిస్తామని తెలిపారు.కొన్ని సంవత్సరాల నుండి నీరు వృధా అవ్వడంతో, రైతులు ఇబ్బందులు గురవుతున్న విషయాన్ని గౌరవ స్పీకర్,సీఎం దృష్టికి తీసుకెళ్ళానని తెలిపారు.వారు స్పందించి వెంటనే రైతుల సమస్యను పరిష్కారానికి చూపిన చొరవ హర్షించదగ్గ విషయం యావత్ తాండూరు రైతాంగం తరుపున గౌరవ సీఎం రేవంత్ రెడ్డి కి, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి ధన్యవాదాలు తెలిపారు.ఎన్నికల్లో ఇచ్చిన మాట ప్రకారం చిలుక వాగు, గొల్ల చెరువు పనులు శరవేగంగా జరుగుతున్నాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో నీటిపారుదల శాఖ అధికారులు,TPCC ప్రధాన కార్యదర్శి ధారాసింగ్ నాయక్,తాండూరు మార్కెట్ కమిటీ ఛైర్మన్ పట్లోళ్ల బాల్ రెడ్డి,DLDA మాజీ ఛైర్మన్ గాజీపూర్ నారాయణరెడ్డి,BVG ఫౌండేషన్ ఛైర్మన్ సంపత్ కుమార్ తాండూరు కాంగ్రెస్ పార్టీ A బ్లాక్ ప్రెసిడెంట్ లోంక నర్సిములు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువనాయకులు తధీతరులు పాల్గొన్నారు.

# ఘనంగా కాసుల ఆంజనేయులు గౌడ్ జన్మదిన వేడుకలు



**యాదాద్రి భువనగిరి జిల్లా (మే.11)**
జనసముద్రం న్యూస్ బీబీనగర్ సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాసుల ఆంజనేయులు గౌడ్ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పొట్టోల శ్యామ్ గౌడ్ ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి,జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో పంజాల ప్రవీణ్ గౌడ్,గణేష్ గౌడ్,సామల ప్రవీణ్ రెడ్డి,పల్ల భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# నూతన విద్యుత్ సబ్ స్టేషన్ నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రులు బట్టి పొంగులేటి, ఎమ్మెల్యే జారే

**జనసముద్రం న్యూస్. మే11**

అశ్వారావుపేట నియోజకవర్గంలోని దమ్మపేట మండలం పరకాల గండిలో రూ. 2.24 కోట్లతో అశ్వారావుపేట మండలం అచ్యుతాపురంలో రూ. 3.10కోట్లతో, తిరుమలకుంటలో రూ. 3.15కోట్లతో, కావడిగుండ్లలో రూ. 2.24కోట్లతో, అశ్వారావుపేట పట్టణంలో రూ. 2.53కోట్లతో నూతనంగా చేపట్టబోయే 33/11 కెవి సబ్ స్టేషన్ ల శంకుస్థాపనకు, అదేవిధంగా రూ. 24.46కోట్ల అంచనా వ్యయంతో 33కెవి ఫీడర్ల ఏర్పాటు పనులకు శ్రీకారం చుట్టే కార్యక్రమం అశ్వారావుపేట నియోజకవర్గంలోని పామ్ ఆయిల్ ఫ్యాక్టరీ ఆవరణలో శనివారం జరిగింది. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి , స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ, భద్రాచలం ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు, వైరా ఎమ్మెల్యే రాందాస్ నాయక్ తో కలిసి తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

**ఈ సందర్భంగా కార్యక్రమాన్ని ఉద్దేశించి పొంగులేటి మాట్లాడుతూ.**

అశ్వారావుపేట నియోజకవర్గం కొన్ని దశాబ్దాల కాలంగా వెనుకబడి ఉంది.అలాంటి నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయాలన్నదే కాంగ్రెస్ ధ్యేయం అందులో భాగంగానే ఉపముఖ్యమంత్రి చొరవతో కరెంట్ వెలుగులు నింపేందుకు ఈ రోజు విద్యుత్ సబ్ స్టేషన్ ల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకుంటున్నాం వైఎస్సార్ హయాంలో ప్రతీ తండాకు, ప్రతీ గ్రామానికి నాణ్యమైన కరెంట్ తో పాటు ఉచితంగా కరెంట్ ఇచ్చిన ఘనత కాంగ్రెస్ దే గతంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాదిరిగానే



ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం కూడా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ప్రాంతాల్లో నాణ్యమైన కరెంట్ ఇచ్చేందుకు కావాల్సిన అన్ని చర్యలు తీసుకుంటుంది.ఎనిమిదో అద్భుతం కాళేశ్వరం కడుతున్నాం అని చెప్పి రాష్ట్రాన్ని దోచుకున్న ఘనత గత బీఆర్ఎస్ ప్రభుత్వానిది.గత బీఆర్ఎస్ ప్రభుత్వం రాష్ట్ర సంక్షేమాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది.ఐనప్పటికీ వాటన్నిటిని తట్టుకుని వారు చేసిన తప్పిదాలను సరిచేస్తూ ఎన్నికల్లో ఇచిన ప్రతీ హామీని నెరవేరుస్తూ వస్తున్నాం ఎవరికీ ఉపయోగపడని ధరణినీ పక్కన పెట్టి ప్రతీ ఒక్కరికీ ఉపయోగ పడేలా భూ భారతి చట్టాన్ని ప్రతిష్టాత్మకంగా అమల్లోకి తీసుకువచ్చాం విద్యా, వైద్య రంగాలకు పెద్ద పీట వేస్తున్నాం నిరుద్యోగ యువతకు ప్రభుత్వం వచ్చిన ఏడాదిలోనే 50వేలకు పైగా ప్రభుత్వ ఉద్యోగాలను ఇచ్చాం. రాజీవ్ యువ వికాస్ పేరుతో త్వరలోనే ప్రతీ నిరుద్యోగికి ఉపాధి కల్పించేందుకు లోన్లు ఇవ్వడం జరుగుతుంది.గత ప్రభుత్వంలో కోళ్ల ఫారాల్లో, పాడుబడిన రైస్ మిల్లుల్లో ఉన్న గురుకులను పక్కన పెట్టీ ఇంటిగ్రేటెడ్ గురుకులాల పేరుతో రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాయలతో గురుకులాల ఏర్పాటుకు శంకుస్థాపన చేసుకోవడం జరిగింది. హాస్టల్ విద్యార్థులకు డైట్ ఛార్జీలు, కాస్మొటిక్ ఛార్జీలు పెంచాం మనసుంటే మార్గం ఉంటుంది... పేదవాడి కళ్లలో చిరునవ్వు చూడాలని కాస్త ఇబ్బందులు ఎదురు అయినా ఇచ్చిన ప్రతీ హామీని నెరవేర్చే ప్రయత్నం చేస్తున్నాం కచ్చితంగా ఇచ్చిన మాట ప్రకారం రైతుని రాజును చేశాం. రుణమాఫీని సక్రమంగా అమలు చేశాం, రైతు బంధు ఇచ్చాం. వర్షాకాలంలో సన్నాలకి బోనస్ ఇచ్చాం... యాసంగిలో కూడా ఇస్తాంగత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన 8లక్షల 19వేల కోట్ల రూపాయలకు మన ప్రభుత్వం ప్రతీ నెల రూ. 6500 కోట్లు అస్సలు, మిత్తి కడుతూ వస్తున్నాం.పేదవాడికి ఏది ముందు అవసరమో అది ఇస్తున్నాం మొదటి విడతలో ఇందిరమ్మ ప్రభుత్వంలో రాష్ట్రవ్యాప్తంగా 4.50లక్షల ఇళ్లు ఇవ్వడం జరుగుతుంది. ఐటిడిఎ పరిధిలో ఉన్న నియోజకవర్గాల్లో కోటా కంటే ఎక్కువ ఇళ్లు కూడా ఇచ్చేందుకు ప్రయత్నిస్తున్నాం గత ప్రభుత్వం చేసింది గోరంత చెప్పుకున్నది కొండంత... మనం కొండంత చేసి గోరంత చెప్పుకుంటున్నాం ఐ అండ్ పీఆర్ ద్వారా రూ. 1052కోట్ల రూపాయలను అసత్యపు ప్రచారానికి గత బీఆర్ఎస్ పాలకులు అక్రమంగా వినియోగించుకున్నారు.పదిహేను, పదహారు నెలల నుంచి ఏ విధమైన పాలనను మన ప్రభుత్వం అందిస్తుందో రాబోయే మూడున్నర సంవత్సరాల్లో కూడా సీఎం రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి నేతృత్వంలో మంత్రులు, ఎమ్మెల్యేలు అదే విధమైన మంచి సుపరిపాలన అందిస్తారని మనవి చేస్తున్నాను అని అన్నారు ఈ. కార్యక్రమంలో నియోజవర్గ కాంగ్రెస్ నాయకులు జూపల్లి రమేష్. తుమ్మ రాంబాబు చిన్నంశెట్టి సత్యనారాయణ. సుంకవల్లి వీరభద్రరావు. చిన్న శెట్టి యుగంధర్. బత్తుల అంజి. ఆకుల శ్రీను.మిండ హరిబాబు. అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం



- **ప్రత్యేక పూజలు నిర్వహించిన మేడ్చల్ నియోజకవర్గ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్**

**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా (మే11)**

జనసముద్రం న్యూస్ మేడ్చల్ నియోజకవర్గం జవహర్ నగర్ మున్సిపల్ కార్పొరేషన్ లో శ్రీ మల్లికార్జున స్వామి కళ్యాణ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా యాదవ సంఘం మరియు జవహర్ నగర్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆహ్వానం మేరకు టీపీసీసీ ఉపాధ్యక్షుడు,మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రెష్ యాదవ్ ముఖ్య అతిథులుగా హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించి,తీర్థ ప్రసాదాలు స్వీకరించడం జరిగింది.ఈ కార్యక్రమంలో జవహర్ నగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లెపూల శ్రీకాంత్ యాదవ్,మాజీ మేయర్ శాంతి కోటేష్ గౌడ్,సీనియర్ నాయకులు కల్లేపల్లి సదానంద తదితరులు పాల్గొన్నారు.

## ఆపద కాలంలో ఆర్మీకి అండగా బీర్ల అయిలయ్య కుమారుడు బీర్ల శివమణి

- **కిడ్డి బ్యాంకు నుండి లక్ష రూపాయలను భారత ఆర్మీకి అందజేస్తున్న బీర్ల అయిలయ్య ,కుమారుడు బీర్ల శివమణి**




**జన సముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా**

యాదగిరిగుట్ట లో ఆర్మీ రక్షణ నిధికి ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కుమారుడు బీర్ల శివమణి అనే బాలుడు తను కిడ్డి బ్యాంక్ నుంచి లక్ష రూపాయల విరాళం అందజేయనున్నారు.కలెక్టర్ హనుమంత రావు గారితో ఫోన్ లో మాట్లాడుతు సోమవారం రోజు కలెక్టర్ కార్యాలయంలో ఆర్మీ సైనికుల కోసం లక్ష రూపాయలు అందిస్తామని అన్నారు.రేవంత్ రెడ్డి ఆదేశాలతో ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ఆర్మీ రక్షణ నిధికి నెల జీతం తో పాటు బీర్ల ఫౌండేషన్ నుండి రక్షణ శాఖ కు అందిచనున్న విప్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య .

## ఏఐటీయూసీ ఆధ్వర్యంలో సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరణ

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే11**

మహబూబాబాద్ పట్టణ పరిధిలో ఈనెల 20 న జరుగుతున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించి ఏఐటీయూసీ జిల్లా అధ్యక్ష.కార్యదర్శులు బి. అజయ్ సారధి రెడ్డి. రేషపల్లి నవీన్ లు మాట్లాడుతూ దేశవ్యాప్తంగా. ఏఐటీయూసీ తో పాటు అన్ని కార్మిక సంఘాలు. దేశవ్యాప్త సమ్మెలో పాల్గొంటున్నయన్నారు స్వతంత్రం కంటే ముందు సాధించుకున్న. కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పడానికి మే 20న జరపతల పెట్టినటువంటి సమ్మెకు ఇప్పటికే అన్ని కార్మిక సంఘాలు జిల్లా సదస్సులు ప్రచార కమిటీలు సదస్సులు.సెమినార్లు. ఏర్పాట్లు చేస్తూ సమ్మెను జయప్రదం చేయాలని తెలుపుతున్నారు నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలుగా కార్మికులు సాధించుకున్న హక్కులను నిర్వీర్యం చేస్తూ భారతదేశానికి స్వతంత్రం రాకముందు సాధించుకున్న చట్టాలతో పాటు స్వతంత్ర అనంతరం సాధించుకున్న హక్కులను చట్టాలను నిర్వీర్యం చేసే ప్రయత్నంలో కార్మికులందరూ సమ్మె బాట పట్టవలసి వస్తుందన్నారు




ఢిల్లీలో రైతు చట్టాలకు వ్యతిరేకంగా ఆందోళన కొనసాగిన విషయం యావత్ దేశానికి తెలుసు అన్నారు ఆ సందర్భంగా మోడీ క్షమాపణ చెప్పినప్పటికీ కూడా ఆ చట్టాలతో పాటు కార్మిక చట్టాలను మరింత నిర్వీర్యం చేసే ప్రయత్నం చేస్తున్న నేపథ్యంలో కార్పొరేట్ కనుకూలంగా నరేంద్ర మోడీ విధానాలు ఉన్నాయన్నారు కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోట్లుగా తీసుకొచ్చే ప్రయత్నాన్ని విరమించుకోకపోతే సంఘటిత రంగం అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులందరూ బిజెపి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పక తప్పదు అన్నారు......... కార్యక్రమంలో వారి పల్లి వెంకన్న. మంద శంకర్.వెలుగు శ్రావణ్.ఎస్కె జానీ.వెంపటి రాములు పుచ్చకాయల మధుసూదన్. గాదం శ్యాం ప్రసాద్..దొనికిని రమేష్ గుండోజు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## మహబూబాబాద్ సబ్ డివిజన్ లో రౌడీ షీట్ల తొలగింపు మేళా.. 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ఎత్తివేత

- **మార్పు కోసమే ఈ ప్రయత్నం**
- **డిఎస్పీ తిరుపతి రావు**



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే11**

మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన ప్రశాంతవంతమైన జీవితం గడుపుతున్న 28 మంది రౌడీ షీటర్లపై రౌడీషీట్ ను మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ ఆదేశాలమేరకు తొలగించినట్లుగా డిఎస్పీ తిరుపతి రావు ప్రకటించారు. మహబూబాబాద్ డివిజన్ పరిధిలో సత్ప్రవర్తన కలిగిన వున్నవారిపై రౌడీ షీట్ల తొలగించపు మేళా మహబూబాబాద్ తోన్ పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో నిర్వహించారు. ఇందులో ప్రశాంవంతమైన జీవితంతో పాటు ఎలాంటి చట్టవ్యతిరేక కార్యకలపాలలో పాల్గోకుండా సాధారణ జీవితాన్ని గడుపుతున్న రౌడీ షీటర్లను గుర్తించి వారిపై రౌడీ షీట్ తొలగించేందుకుగాను జిల్లా పరిధిలో రౌడీషీట్ల తోలగింపు మేళాను ఏర్పాటు చేశారు .అధికారులు నెల రోజుల పాటు కసరత్తు చేసి రౌడీ షీట్ల తొలగించడం జరిగింది.దీని కోసం పరిధిలోని రౌడీషీటర్ల ప్రస్తుత జీవనవిధానంపై సంబంధిత స్టేషన్ అధికారులు క్షేత్ర స్థాయిలో సమీక్షా జరిపి రౌడీషీట్ తొలగింపు జాబితాను రూపొందించారు . ఈ జాబితాను అనుసరించి సత్ప్రవర్తన కలిగిన వారిపై జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఐపీఎస్ రౌడీ షీట్ తొలగింపు మేళా నిర్వహించారు. ఈ మేళాను ఉద్దేశించి మహబూబాబాద్ డిఎస్పీ తిరుపతి రావు మాట్లాడుతూ శాంతిభద్రతలకు విఘాతం కలిగించకుండా సాధారణ జీవితం గడుపుతున్న వారిపై రౌడీ షీట్లను ఎత్తివేస్తున్నట్టు తెలిపారు.సత్ప్రవర్తన కలిగిన వారిపై రౌడీ షీట్లను ఎత్తివేశామని ఎస్పీ తెలిపినట్లుగా డిఎస్పీ వివరించారు.ఎవరైనా నేరాలకు పాల్పడుతూ, ప్రజా జీవనానికి ఇబ్బంది కలిస్తూ , శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తే రౌడీ షీట్లు తెరుస్తామని , అలాంటి వారిపై పోలీసుల నిఘా కొనసాగుతుందని పేర్కొన్నారు .ఇక గత కొద్దికాలంగా రౌడీషీటర్లుగా గుర్తింపబడిన వ్యక్తులు సత్ప్రవర్తనతో జీవితాన్ని కొనసాగిస్తూ ఎలాంటి నేరాలకు పాల్పడకపోవడాన్ని గుర్తించడం జరిగిందని అందుకే ఇలాంటి 28మంది పై రౌడీషీట్ తొలగింపు చేశామని చెప్పారు. రౌడీషీట్ తొలగించబడిన వ్యక్తులు భవిష్యత్తులో ఎలాంటి నేరాలకు పాల్పడకుండా ప్రశాంతవంతమైన జీవితాన్ని గడపాలని సూచించారు . అలాగే ఏదైనా ,ఎక్కడైనా నేరం జరిగితే పోలీసులకు సమాచారాన్ని అందించే భాధ్యాతయుతమైన పౌరులుగా వుంటూ పోలీసులకు అందించి సహకరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు . ఆధే విధంగా వీరిని చూసి మిగితా వారిలో కూడా మార్పు రావాలని రౌడీషీట్లను తొలగించాం అని అన్నారు.ముఖ్యంగా హింసతో ఏది సాధించలేమని, ప్రతికార చర్యలతో కాకుండా పరస్పరం చర్చించుకోని సమస్యను పరిష్కరించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమం లో టౌన్ సీఐ దేవేందర్, డోర్నకల్ సీఐ రాజేష్, బయ్యారం సీఐ రవి, ఎస్.ఐ తిరుపతి, రూరల్ ఎస్.ఐ దీపిక, పాల్గొన్నారు.

## అమన్ జిమ్ నాలుగో వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి




**యాదాద్రి భువనగిరి జిల్లా (మే11)**

జనసముద్రం న్యూస్ భువనగిరి పట్టణంలోని అమన్ జిమ్ ఫిట్నెస్ సెంటర్ నాల్గవ వార్షికోత్సవ వేడుకల్లో పాల్గొని,కేక్ కట్ చేసి జిమ్ ట్రేట్నర్ సయ్యద్ అస్లాంను శుభాకాంక్షలు తెలిపిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత చెడువేసనలకు బానిస కాకుండా,మానసికంగా శారీరకంగా ఉండడానికి వ్యాయామం చాలా అవసరమని ఇలాంటి జిమ్ సెంటర్లను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో భువనగిరి మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు,రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు షేక్ హమీద్ పాషా,కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మజహర్ తదితరులు పాల్గొన్నారు.

## మంత్రుల చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్న డాక్టర్ మొహమ్మద్ ఓవైస్




**యాదాద్రి భువనగిరి జిల్లా (మే11)**

జనసముద్రం న్యూస్ భువనగిరి:-హైదరాబాద్ లో రాజ్ న్యూస్ వారి విస్నా హెల్త్ ఛానల్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో భాగంగా యాదాద్రి భువనగిరి జిల్లా భువనగిరి పట్టణానికి చెందిన డాక్టర్ ఓవైస్ ( ఫిజీషియాన్) రాష్ట్ర పంచాయతీ శాఖ మంత్రి సీతక్క,ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు చేతుల మీదుగా ఉత్తమ డాక్టర్ అవార్డు అందుకున్నారు.ఈ సందర్భంగా డా.ఓవైస్ మాట్లాడుతూ జిల్లా,పట్టణ మరియు పరిసర ప్రాంతాల చెందిన ప్రజలకు మంచి వైద్యం అందిస్తూ,అనునిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేసిన సందర్భంలో నన్ను గుర్తించి ఉత్తమ డాక్టర్ అవార్డు ఇవ్వడం చాలా సంతోషం ఉందని తెలిపారు.

## భక్త ప్రహ్లాద పీఠం నుండి మట్టపల్లి కి పాదయాత్ర చేయనున్న స్వాములు



**జనసముద్రం న్యూస్ మే11**

హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్పి అలవాల రవికుమార్ భక్త ప్రహ్లాద పీఠం స్వాముల ఇరుముడి మహోత్సవం వైశాఖ శుద్ధ పౌర్ణమి నాడు శ్రీ లక్ష్మీనరసింహ కళ్యాణం సందర్భంగా దీక్ష పూర్తి చేసుకున్న స్వాములు ఈరోజు ఇరుముడి కట్టుకొని మట్టపల్లి బయలుదేరారు భక్త ప్రహ్లాద పీఠం గురుస్వామి ఉదారి మురళి లక్క వెంకన్న గురుస్వామి అమరోజు నాగరాజు పిల్లలమర్రి వెంకన్న వల్లపు రోశయ్య నవదీప్ బెల్లంకొండ సతీష్ తేజ రాయల సైదులు నరేందర్ గుని శెట్టి గోపాలకృష్ణ తిరుమల మనోజ్ మెరిగ వీరబాబు బుల్లెట్

## ఎస్ ఎల్ ఎన్ ఎస్ స్టోన్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అమరవీరుల కు నివాళులు

**జనసముద్రం న్యూస్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**




భువనగిరి పట్టణం లోని స్థానిక హైదరాబాద్ చౌరస్తా నుండి వినాయక చౌరస్తా వరకు అమరవీరుల కు నివాళులు అర్పిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ ఎల్ ఎన్ ఎస్ స్టోన్ మరియు టైల్స్ జిల్లా అధ్యక్షులు చేగురి యేసేపు గారి ఆధ్వర్యంలో ఈ ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ సందర్భంగా వారు అమరవీరుల కుటుంబలకు ఘన నివాళులు అర్పించరు. ఈ కార్యక్రమం పట్టణ సీఐ రమేష్ పట్టణ కుమార్ ఎస్సై.హిరలాల్ నాయక్. శంకర్ నాయక్. దేవా నాయక్. సైదులు. శివ. నారాయణ. రవి నాయక్. బాలకృష్ణ.ఇక్బాల్ చౌదరి. లాయక్. ఇమ్రాన్. Dn చారి రత్నపురం శ్రీశైలం. తదితరులు పాల్గున్నారు.

# పల్నాడులో హై అలర్ట్

● యుద్ధ సన్నాహక హెచ్చరికలు

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే11.**
భారత్-పాకిస్తాన్ మధ్య యుద్ధ సన్నాహక ఉద్రిక్తతల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్‌లోని పల్నాడు జిల్లా పోలీసు యంత్రాంగం అపూర్వమైన భద్రతా చర్యలతో హై అలర్ట్‌పై ఉంది. అమరావతి, నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్ వంటి కీలక పర్యాటక, వ్యూహాత్మక కేంద్రాల్లో భద్రతను కట్టుదిట్టం చేసారు. జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు, నిఘా, చెక్‌పోస్టుల ఏర్పాటు ద్వారా శాంతిభద్రతలను పరిరక్షిస్తోంది. సామజిక మాధ్యమాల ప్రకారం పల్నాడు జిల్లా కలెక్టర్ అరుణ్ బాబు, జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు జిల్లాలో అత్యంత కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేపడుతున్నారు.

## జిల్లా వ్యాప్తంగా ముమ్మర తనిఖీలు

పల్నాడు జిల్లా పోలీసులు గత రెండు వారాలుగా జిల్లా వ్యాప్తంగా 24/7 తనిఖీలు నిర్వహిస్తున్నారు. మాచర్ల, వెల్దుర్తి, గురజాల, నరసరావుపేట వంటి సున్నితమైన ప్రాంతాల్లో కార్డన్ అండ్ సెర్చ్ ఆపరేషన్లు ఊపందుకున్నాయి. మే 9, 2025న వెల్దుర్తి మండలంలోని కొత్తపుల్లారెడ్డి గూడెంలో నిర్వహించిన ఆపరేషన్‌లో పలు సందేహాస్పద వస్తువులను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్పీ శ్రీనివాసరావు తెలిపారు. జిల్లాలోని 45 చెక్‌పోస్టుల వద్ద ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నారు. 2025 ఏప్రిల్ నెలలో మాత్రమే 12,500 వాహనాలను తనిఖీ చేసి, 1,200 మంది అపరిచిత వ్యక్తుల సమాచారాన్ని సేకరించినట్లు గణాంకాలు



వెల్లడిస్తున్నాయి. అమరావతి, నాగార్జునసాగర్, శ్రీశైలం డ్యామ్‌ల వద్ద భద్రతను రెట్టింపు చేశారు. నాగార్జునసాగర్ డ్యామ్ వద్ద 150 మంది పోలీసులతో పాటు 50 సీసీ కెమెరాలు, డ్రోన్‌లు నిరంతర నిఘా కోసం ఏర్పాటు చేశారని తెలిసింది. శ్రీశైలం డ్యామ్ వద్ద 120 మంది పోలీసులు, 30 సీసీ కెమెరాలతో భద్రతను పర్యవేక్షిస్తున్నారు. ఈ రెండు డ్యామ్‌ల వద్ద గత నెలలో 18,000 మంది సందర్శకులను తనిఖీ చేసినట్లు అధికారులు తెలిపారు. అమరావతిలోని పరిపాలనా కేంద్రాల వద్ద అదనపు సాయుధ బలగాలను మోహరించారు.

## ప్రజలకు ప్రమాద హెచ్చరికలపై అవగాహన

జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో గ్రామ, పట్టణ స్థాయిలో ప్రమాద హెచ్చరికలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. గత 10 రోజుల్లో 120 గ్రామాల్లో 15,000 మందికి సందేహాస్పద వ్యక్తులు, వస్తువుల గురించి సమాచారం అందించేలా అవగాహన కల్పించారు. సైబర్ నేరాలపై కూడా 1930 హెల్ప్‌లైన్ ద్వారా సమాచారం అందించాలని ప్రజలను కోరారు. ఉగ్రవాదులు లేదా వారి సమాచారకర్తల కదలికలను గుర్తించేందుకు పోలీసులు అణువణువూ గాలిస్తున్నారు. జిల్లాలోని 300 సీసీ కెమెరాల ఫుటేజీని నిరంతరం పరిశీలిస్తున్నారు. గత వారంలో 500 గంటల సీసీ ఫుటేజీని విశ్లేషించి, 15 మంది సందేహాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకున్నారు. ఇంటెలిజెన్స్ బ్యూరో (ఐబీ), రా వంటి కేంద్ర ఏజెన్సీలతో సమన్వయంతో పనిచేస్తున్నట్లు తెలిసింది.

## జిల్లా అధికారుల కార్యాచరణ

జిల్లా కలెక్టర్, ఎస్పీలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు రోజువారీ సమీక్షలు నిర్వహిస్తున్నారు. మే 8, 2025న కలెక్టరేట్‌లో నిర్వహించిన వర్క్‌షాప్‌లో ఫోరెన్సిక్ సాక్ష్యాల నిర్వహణపై 100 మంది పోలీసు అధికారులకు శిక్షణ ఇచ్చారు. అదనంగా సైబర్, సోషల్ మీడియా నిఘాను కూడా పెంచారు. ఏప్రిల్ 2025లో సోషల్ మీడియా ద్వారా అసభ్యకర పోస్టులు చేసిన ఒక వ్యక్తిని దాచేపల్లిలో అరెస్ట్ చేశారు.స్థానికుల సహకారంస్థానిక ప్రజలు పోలీసులకు పూర్తి సహకారం అందిస్తున్నారు. గత 15 రోజుల్లో 250 మంది స్థానికులు సందేహాస్పద కదలికలపై సమాచారం అందించారు. "ప్రజల సహకారం లేకుండా శాంతిభద్రతలు పరిరక్షించడం కష్టం. ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలి," అని కలెక్టర్ పిలుపునిచ్చారు. పల్నాడు జిల్లా పోలీసు యంత్రాంగం, జిల్లా పరిపాలన యుద్ధ సన్నాహక హెచ్చరికల నడుమ శాంతిభద్రతల పరిరక్షణలో అపూర్వమైన కృషి చేస్తోంది. కీలక స్థలాల్లో భద్రత, ముమ్మర తనిఖీలు, ప్రజల్లో అవగాహనతో జిల్లాను సురక్షితంగా ఉంచేందుకు అన్ని విధాలా సన్నద్ధమవుతోంది. ఈ కార్యక్రమాలు దేశవ్యాప్తంగా ఇతర జిల్లాలకు ఆదర్శంగా నిలుస్తున్నాయి..

## మదార్ కు శుభాకాంక్షలు..!



● చిరుమామిళ్ల మధుబాబు

**పల్నాడు జనసముద్రం న్యూస్, మే11.**
మాచర్ల మున్సిపల్ ఇన్చార్జ్ చైర్మన్ షేక్ మదార్ సాహెబ్ కు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు స్వయంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. శనివారం మున్సిపల్ కార్యాలయంలోని చైర్మన్ చాంబర్ లో మదార్ ను , పుష్పగుచ్ఛంతో ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. అల్లాహ్ దయతో నిండు నూరేళ్లు ఆరోగ్యంతో మరెన్నో పదవులను అలంకరించాలని ఈ సందర్భంగా ఆయన ఆయన ఆకాంక్షించారు. చిరుమామిళ్ల వెంట టిడిపి నాయకులు, షేక్ కరిముల్లా, బొలినేని లచ్చయ్య చౌదరి, షేక్ మోసిన్, ముస్లిం మైనార్టీ నాయకులు ఉన్నారు.

## దుర్గి మండలంలో పర్యటించిన చిరుమామిళ్ల మధుబాబు .!



**పల్నాడు జనసముద్రం న్యూస్, మే11.**
దుర్గి మండలంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ల మధుబాబు శనివారం పర్యటించారు. మండలంలోని ఓబులేసుని పల్లె గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ కొమ్ము ఏసు పాదం కుమారుడి వివాహ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆయన ఆశీర్వదించారు.ఈ కార్యక్రమం తెలుగుదేశం పార్టీ మైనార్టీ నాయకులు షేక్ కరీముల్లా , దుర్గి మండల నాయకులు ఉన్నారు.

## నూతన గృహప్రవేశ వేడుకల్లో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి ఎంపీపీ సుదర్శన్ రెడ్డి



**లక్కిరెడ్డిపల్లె జన సముద్రం న్యూస్ మే11:**
మండలంలోని మర్రిచెట్టు దగ్గర వైఎస్ఆర్సిపి నాయకులు దుర్గయ్య నూతన గృహప్రవేశ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే గడికోట మోహన్ రెడ్డి పాల్గొని శు భాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మద్దిరేవుల సుదర్శన్ రెడ్డి,సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, జనార్దన్ రెడ్డి, వెంకట్నారాయణ రెడ్డి, సయ్యద్ మీర్,, ఎంపిటిసి జగన్మోహన్ రెడ్డి,రవిరెడ్డి వైఎస్ఆర్సిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రాయచోటి: ఇంటింటికి పోలీసు లాక్డ్ హౌస్ లపై ప్రత్యేక నిఘా



**రాయచోటి జనసముద్రం న్యూస్ మే11**
అన్నమయ్య జిల్లా ఎస్పీ విద్యాసాగర్ నాయుడు ఆదేశాల మేరకు రాయచోటి పోలీసులు దొంగతనాల నివారణలో భాగంగా ఎక్కడైతే తాళం వేసి ఉన్నావో వాటిని గుర్తించి సదరు ఇళ్లపై నిఘా ఉంచడం జరుగుతుందని శనివారం రాయచోటి పోలీసులు తెలిపారు. రాయచోటి పోలీసులు మాట్లాడుతూ పట్టణ ప్రజలందరూ మీరు ఎక్కడికైనా ప్రయాణించే సమయంలో మీరు మీ యొక్క ఇంటి అడ్రస్సును పోలీస్ స్టేషన్లో తెలియజేసిన ఎడల రాయచోటి పోలీసు వారు సదర ఇంటిపై నిఘా పెట్టడం జరుగుతుందని అన్నారు.

## కాశ్మీర్‌యుద్ధ ప్రాంతాల్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా వాసుల క్షేమానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి చొరవ.

● విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగులను క్షేమంగా తీసుకొచ్చేందుకు వివరాలు సేకరణ.

● రాయచోటి టీడీపీ కార్యాలయంను సంప్రదించాలని కుటుంబ సభ్యులకు మంత్రి పిలుపు.

**రాయచోటి జనసముద్రం న్యూస్ మే11**
కాశ్మీర్ మరియు పరిసర యుద్ధ ప్రభావిత ప్రాంతాల్లో చిక్కుకున్న అన్నమయ్య జిల్లా వాసులు %-% ముఖ్యంగా విద్యార్థులు, కార్మికులు, ఉద్యోగుల క్షేమం కోసం రాష్ట్ర మంత్రి శ్రీ మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి అత్యవసర చర్యలు ప్రారంభించారు.రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖల మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి కేంద్ర ప్రభుత్వంతో మరియు సంబంధిత అధికారులతో సమన్వయం చేస్తూ, అక్కడ చిక్కుకున్న మా జిల్లా వాసులను సురక్షిత ప్రాంతాలకు తరలించి, వారి స్వగృహాలకు సురక్షితంగా రప్పించేందుకు యుద్ధ ప్రాధాన్యతతో ప్రయత్నిస్తున్నారు.వారి కుటుంబ సభ్యులు, బంధువులు రాయచోటి లోని తెలుగుదేశం



పార్టీ కార్యాలయాన్ని సంప్రదించి, తమ బాధితుల వివరాలను (పేరు, వయసు, ఉద్యోగం/విద్య, ఫోన్ నంబర్, కాశ్మీర్‌లో ఉన్న స్థలం) అందించగలరు. వీలైనంత త్వరగా సహాయం అందించేందుకు,విపత్కర పరిస్థితుల్లో ఏ ఒక్కరినీ అలా వదిలిపెట్టేది లేదని, ప్రభుత్వ సహాయంతో ప్రతి ఒక్కరినీ సురక్షితంగా ఇంటికి రప్పించేందుకు కట్టుబడి ఉన్నామని మంత్రి తెలిపారు.దయచేసి ఈ సమాచారాన్ని అవసరమైన వారిని కార్యాలయాన్ని సంప్రదించేలా చేయగలరు. వివరాలకు క్రింద నంబర్లను సంప్రదించండి.
919985879339. 917013129566.
8099666970 9966466424. 8688117364.

## కోదండ రాముడి సేవలో బ్రహ్మన్న..!



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే11**
మాచర్ల మండలం, గన్నవరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ సీతా సమేత కోదండరామస్వామి వారి ఆలయంలో ధ్వజస్తంబం పున: ప్రతిష్ఠ కార్యక్రమాలు వారం రోజులు పాటు శాస్త్రోక్తంగా జరుగుతున్నాయి. శుక్రవారం నిర్వహిస్తున్న కార్యక్రమాలకు మాచర్ల శాసన సభ్యులు జూలకంటి బ్రహ్మానందరెడ్డి పాల్గొని.., ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో జరుగుతున్న యజ్ఞయగాదులను తిలకించి, హెూమగుండంలో నవ ధాన్యాలు, ఆవు నెయ్యిను హవిస్సులుగా వదిలారు. ముందుగా గ్రామ పెద్దలు బ్రహ్మారెడ్డికి ఘన స్వాగతం పలకగా.., వేదపండితులు పూర్ణకుంభంతో వేద మంత్రోచ్ఛరణలు నడుమ యాగశాలకు తోడ్కొని వచ్చారు. అనంతరం గర్భాలయంలోని స్వామివారిని దర్శించి.., మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అత్యంత ఘనంగా మంత్రి మేనల్లుడి కుమార్తె షామైరారెడ్డి జన్మదిన వేడుకలు





**రాయచోటి, జన సముద్రం న్యూస్ మే11**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మేనల్లుడు టిడిపి నాయకులు మౌర్యరెడ్డి కుమార్తె లిషామైరారెడ్డి జన్మదిన వేడుకలు రాయచోటి పట్టణంలోని అభి కన్వెన్షన్ హాల్లో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు రాయచోటి నియోజకవర్గంలోని టిడిపి నాయకులు కార్యకర్తలు, ప్రజలు భారీ సంఖ్యలో హాజరై చిన్నారి లిషామైరారెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మరియు టిడిపి నాయకులు, మౌర్యరెడ్డి, మండిపల్లి కుటుంబ సభ్యులు, చిన్నారి లిషామైరారెడ్డి చేత భారీ కేక్ కట్ చేయించారు.

## వేంకటేశ్వర స్వామి దేవాలయం లో బీజేపీ శ్రేణుల ప్రత్యేక పూజలు



**జనసముద్రం న్యూస్, మే11, మాచర్ల**
ఆపరేషన్ సింధూర్ విజయవంతం కావాలని పియం నరేంద్ర మోడీ పేరు మీద, త్రివిధ దళాలు, భారత్ సైన్యానికి మనోధైర్యం ను అందించాలని ఆకాంక్షిస్తూ శనివారం మాచర్ల పట్టణంలో గల శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం లో బీజేపీ శ్రేణులు ప్రత్యేక పూజలు నిర్వహించాయి. ఈ పూజా కార్యక్రమంలో మాచర్ల పట్టణ బీజేపీ అధ్యక్షుడు ఓర్సు క్రాంతి కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కూనిశెట్టి వెంకటేశ్వర్లు మరియు పలువురు బీజేపీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సివిల్ డిఫెన్స్ పై ప్రజలకు అవగాహన కల్పించండి. కలెక్టర్ అరుణ్ బాబు.

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే11.**
పాకిస్తాన్ తో యుద్ధం జరుగుతున్న నేపథ్యంలో పల్నాడు జిల్లా కలెక్టర్ పల్నాడు ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పాకిస్తాన్ దేశంతో యుద్ధ నేపథ్యంలో సివిల్ డిఫెన్స్ పై అవగాహన కార్యక్రమాలు నిర్వహించవలసిందిగా అధికారులకు సూచించారు. సైరన్ మోత వినబడినా, గాల్లో దాడులను గుర్తించిన ప్రమాదం పొంచి ఉన్నట్లు తెలిపారు. శత్రు దేశాల డ్రోన్లు గుర్తించకుండా ఉండటానికి సెల్ ఫోన్లు స్విచ్



ఆఫ్ చేసి, విద్యుత్ దీపాలను ఆర్పి వేయాలని సూచించారు.

## హర్ష ప్రియ భౌతికకాయానికి నివాళి అర్పించిన మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి

**చిన్నమండెం జనసముద్రం న్యూస్ మే11:**
రాష్ట్ర రవాణా, యువజన క్రీడ శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి శనివారం చిన్నమండెం మండలం, పడమటికోన కమ్మపల్లికు చెందిన టిడిపి నాయకులు మల్లికార్జున గారి కోడలు హర్షప్రియ మృతి చెందడంతో ఆమె భౌతిక కాయానికి మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఘన నివాళులర్పించారు.



ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు రైతు కార్యదర్శి వెంకటేష్, పలుగురు టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ధర్మవరంలోని శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి బ్రహ్మోరథోత్సవంలో పాల్గొన్న మంత్రి సత్యకుమార్ యాదవ్.

- **దేశ రక్షణ కోసం ధర్మవరం శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి ఆలయంలో మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించారు.**

**ధర్మవరం,జన సముద్రం,మే11:-**
ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సవాళ్ల మధ్య,దేశ రక్షణ కోసం త్రివిధ దళాలు (ఆర్మీ,నేవీ, ఎయిర్‌ఫోర్స్) పాకిస్తాన్‌తో జరిగిన యుద్ధ పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పోరాడుతున్నారు.ఈ సంక్షోభ సమయంలో మన దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి సంఘీభావంగా మరియు త్రివిధ దళాలకు విజయము చేకూరాలని,దేశ ప్రజలు హాని చెందకూడదని ఆకాంక్షిస్తూ, ధర్మవరం పట్టణంలోని ప్రాచీనమైన శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమం నిర్వహించబడింది.ఈ పవిత్ర కార్యక్రమంలో ధర్మవరం అభివృద్ధికి కంకణబద్ధులైన మంత్రి సత్యకుమార్ యాదవ్,జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డితో కలిసి పాల్గొన్నారు.శ్రీ చెన్నకేశవ స్వామి వారి బ్రహ్మో రథోత్సవంలో భాగంగా,మంత్రి మరియు చిలకం మధుసూదన్ రెడ్డి భక్తులతో కలిసి మడుగు తేరును భక్తి



పూర్వకంగా లాగారు.అనంతరం స్వామివారి దర్శనం చేసుకొని దేశ హితం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు.ఈ సందర్భంగా ముఖ్య అర్చకులు స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించి,మంత్రికి తీర్థ ప్రసాదాలను అందజేశారు. భక్తులతో కలిసి ఉత్సవాల్లో పాల్గొన్న నేతలు ప్రజలతో మమేకమయ్యారు.ఉత్సవ ప్రాంగణం భక్తుల సందడి, స్వామివారి నామస్మరణతో ఉల్లాసభరితంగా మారింది.ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ యాదవ్ మాట్లాడుతూ ప్రపంచానికి భారత్ శాంతి సందేశం పంపే దేశం.కానీ దేశానికి కీడు చేస్తే మన సైన్యం ఎప్పుడూ సిద్ధంగా ఉంటుంది.మోదీ నాయకత్వంలో భారత్ విజయం సాధించటం ఖాయం. మనం ఐక్యంగా త్రివిధ దళాలకు మద్దతుగా నిలవాలి. స్వామివారి ఆశీస్సులతో దేశ ప్రజలకు శాంతి,సుభిక్షం చేకూరాలని కోరుకుంటున్నాను అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్,ఆర్డీవో మహేష్, డీఎస్పీ హేమంత్ కుమార్, కమిటీ చైర్మన్ సి.ఎన్.బి జగదీష్,మార్కెట్ యార్డ్ చైర్మన్ అరుణ శ్రీ,అంబటి సతీష్,రాష్ట్ర బీసీ మహిళా అధ్యక్షురాలు జయశ్రీ, ముదిగుబ్బ ఎంపీపీ ఆదినారాయణ యాదవ్, పట్టణ అధ్యక్షులు చంద్ర, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబులేష్, మైనార్టీ నాయకులు నబి రసూల్,కృష్ణాపురం జమీర్, డోలా రాజారెడ్డి,పోతుకుంట రాజు,చంద్రమౌళి,వీరనారప్ప, కావేటి మల్లికార్జున, చిన్న లింగమయ్య,పోతులయ్య, గంగాధర,కుంచేపు నారప్ప, పోతునాగేపల్లి లక్ష్మీనారాయణ,చిగిచెర్ల ఆదినారాయణ,భక్తవత్సల నాయుడు,తదితరులు పాల్గొన్నారు.

# గొట్లూరులో బహుళ ప్రయోజన గోదామును ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్.



- **వ్యవసాయ ఉత్పత్తులకు విలువ పెంచేందుకు గోదాం**
- **రైతులకు మౌలిక వసతుల కల్పనపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉంది - మంత్రి సత్య కుమార్ యాదవ్.**

**ధర్మవరం రూరల్, జన సముద్రం న్యూస్,మే11:-**
ధర్మవరం మండలం గొట్లూరు గ్రామంలో ఏర్పాటు చేసిన వెయ్యి మెట్రిక్ టన్నుల సామర్థ్యంతో కూడిన బహుళ ప్రయోజన గోదామును శనివారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆరోగ్యశాఖా మంత్రి సత్యకుమార్ యాదవ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ,ఈ గోదాము నాబార్డ్ సహకారంతో గొట్లూరు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం ఆధ్వర్యంలో నిర్మించబడింది.ఇది గ్రామ స్థాయిలో వ్యవసాయ దిగుబడుల నిల్వ,ఉత్పత్తుల ప్రాసెసింగ్,విలువ వృద్ధి వంటి అవసరాల కోసం ఎంతో ఉపయోగపడుతుంది.రైతులకు మరింత లాభదాయకమైన ధరలు లభించేందుకు ఈ గోదాము ఓ ప్రయోజనకరమైన వేదికగా మారుతుంది అని తెలిపారు.అంతేకాకుండా,గ్రామీణ అభివృద్ధి,వ్యవసాయ రంగ అభివృద్ధికి మా ప్రభుత్వం కట్టుబడి ఉందని,ముఖ్యంగా రైతుల సాధికారతకు,రైతు సంఘాల స్థాయిని పెంచేందుకు అన్ని మౌలిక వసతుల కల్పనపై ప్రత్యేక దృష్టి సారిస్తున్నామని మంత్రి పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు,రైతులు,స్థానిక బీజేపీ నాయకులు,అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో మహేష్, సొసైటీ సీవో,అధికారులు, సహకార సంఘాల ప్రతినిధులు,అనంతపురం మాజీ అధ్యక్షులు సంధి రెడ్డి శ్రీనివాసులు,రూరల్ అధ్యక్షులు సాకే చంద్ర, బిజెపి మహిళా నాయకురాలు కంచం లీలావతి,గొట్లూరు అనిల్, గ్రామ ప్రజలు,రైతులు,స్థానిక బీజేపీ నాయకులు, కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# సచివాలయం మహిళా పోలీస్ లకు కీలక అవకాశం

- **మహిళా శిశు సంక్షేమ శాఖ వైపా లేక సొంత శాఖ వైపా**

**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే11.**
ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. గ్రామ వార్డు సచివాలయం మహిళా పోలీస్ లకు కీలక అవకాశం కల్పించనుంది. వారి మాతృశాఖ ను ఎంచుకొనే ఛాన్స్ ఇవ్వనుంది. మహిళ శిశు సంక్షేమ శాఖ లేదా హోం శాఖను ఎంచుకునే ఆప్షన్ ఇచ్చింది. మొదటి శాఖను ఎంచుకుంటే ఐసిపిఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతలు ఉండనున్నాయి. హోం శాఖను ఎంచుకుంటే మాత్రం ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే వీలుంటుంది. ఈ మేరకు సచివాలయాల శాఖ కసరత్తు చేస్తోంది. త్వరలోనే దీనికి సంబంధించిన విధి విధానాలు ఖరారు కానున్నాయి. ఐదేళ్ల కిందట సచివాలయ ఉద్యోగులు నియమితులయ్యారు. అందులో భాగంగా గ్రామాల్లో శాంతిభద్రతల పరిరక్షణకు మహిళా పోలీసులను నియమించారు. అయితే వీరు ఏ శాఖ పరిధిలోకి వస్తారో మాత్రం స్పష్టత లేదు. ఎట్టకేలకు దీనిపై క్లారిటీ ఇస్తూ కూటమి ప్రభుత్వం ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది.

**కూటమి ప్రభుత్వం ఫోకస్..**
ప్రస్తుతం సచివాలయ మహిళా పోలీసులు ఏ శాఖ పరిధిలో పని చేస్తున్నారో తెలియడం లేదు. అందుకే దీనిపై కూటమి ప్రభుత్వం దృష్టి పెట్టింది. మహిళా శిశు సంక్షేమ శాఖ లేదా హోం శాఖలో ఏదో ఒక దాన్ని ఎంచుకునే అవకాశం కల్పించాలని భావిస్తోంది. ఒకవేళ మహిళ శిశు సంక్షేమ శాఖను ఎంచుకుంటే ఐసిపిఎస్, మిషన్ శక్తి పర్యవేక్షణ బాధ్యతలు వారికి అప్పగిస్తారు. హోం శాఖను ఎంచుకుంటే మాత్రం వీరిని పోలీస్ సిబ్బంది గా పరిగణిస్తారు. ఫిజికల్ టెస్ట్ ద్వారా పదోన్నతులు పొందే అవకాశం కల్పిస్తారు. దీనిపై గ్రామ/ వార్డు సచివాలయాల శాఖ కసరత్తు చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా 13912 మంది మహిళా పోలీసులు పనిచేస్తున్నారు. వీరికి మాతృ శాఖ కేటాయింపులపై కూటమి ప్రభుత్వం అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది.

**పదోన్నతులకు రంగం సిద్ధం..**
2019 అక్టోబర్ 2న సచివాలయ వ్యవస్థ ప్రారంభం అయింది. అప్పట్లోనే మహిళా పోలీసులను ఎంపిక చేశారు. కానీ వీరు ఏ శాఖ పరిధిలో పని చేస్తారో తెలియదు. అందుకే వీరికి ఎటువంటి పదోన్నతులు లభించలేదు. ఇప్పుడు ప్రమోషన్లు సిద్ధమవుతున్న వేళ వీరు శాఖల ఎంపిక కీలకం. హోం శాఖలో కొనసాగాలనుకునే వారికి తప్పకుండా ఫిజికల్ టెస్ట్ నిర్వహిస్తారు. అందులో అర్హత సాధించిన వారికి ఎగ్జిక్యూటివ్ పోస్టుల్లో, మిగిలిన వారిని మినిస్ట్రీయల్ పోస్టుల్లో నియమిస్తారు. ఇప్పటివరకు ప్రాథమిక నిర్ణయానికి వచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖను ఎంచుకునే మహిళా పోలీసుల పదోన్నతుల ప్రక్రియ కూడా ఒక కొలిక్కి వచ్చింది. ఐసిడిఎస్ ప్రాజెక్టు క్లస్టర్ విధానాన్ని కొత్తగా ప్రతిపాదించారు. దీని ప్రకారం తొలి క్లస్టర్ స్థాయిలో మహిళా పోలీస్ గా తీసుకుంటారు. ఆ తర్వాత మండల స్థాయిలో, ఆపై డివిజనల్ స్థాయిలో పదోన్నతులు ఉంటాయి.

**ఎటువైపు మొగ్గు..**
హోం శాఖలో మహిళా పోలీసులు చేరితే వారిని పోలీసులుగా పరిగణిస్తారు. మహిళా శిశు సంక్షేమ శాఖకు కేటాయిస్తే మాత్రం శిశు గృహాలు, జువైనల్ హోమ్ లు ఉంటాయి. మిషన్ శక్తి కింద బాల్యవివాహాలను నియంత్రించడం, పని ప్రదేశంలో పిల్లల సంరక్షణ కేంద్రాల పర్యవేక్షణ వంటి బాధ్యతలు అప్పగిస్తారు. అయితే ఎక్కువమంది ఐసిడిఎస్ వైపు మొగ్గు చూపే అవకాశం ఉంది. మహిళా శిశు సంక్షేమ శాఖ అయితే సేఫ్ జోన్ అని ఎక్కువ మంది భావిస్తున్నారు. అయితే ఈ 13 వేల మందికి పైగా మహిళా ఉద్యోగులు ఏ శాఖ వైపు మొగ్గు చూపుతారు అనేది ఆసక్తికరంగా మారింది

# ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన పేద మహిళలకు ఆర్థిక సహాయం

- **సహాయం చేయడం అలవాటుగా మార్చుకున్న చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి**
- **ముక్కా వారి పల్లి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం**

**ముక్కా వారి పల్లి**
**జన సముద్రం, న్యూస్ మే11**
ఆంధ్ర ప్రదేశ్ అన్నమయ్య జిల్లా రైల్వే కోడూరు నియోజకవర్గం ఓబులవారి పల్లి మండలం జాతీయ ప్రధాన రహదారి ముక్కావారిపల్లె ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు పేద మహిళ ప్రసవించిన విషయాన్ని డాక్టర్ రాజశేఖర్ వారు తెలిపిన సమాచారం అందు కున్న సమీపంలోని జీవనజ్యోతి ఆనంద నిలయం కార్యాలయం%d% ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ప్రసవించిన తల్లి బిడ్డ ఆరోగ్యం మంచి పోషక ఆహారం కొరకు నగదు సహాయం డాక్టర్ రాజశేఖర్ గారి ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలో ప్రసవించిన మహిళకు జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ పాణ్యం సుబ్రహ్మణ్యం స్వామి ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ రాజశేఖర్ ఆధ్వర్యంలో నగదు అందించారు ఇలాగే ముక్కావారిపల్లె ప్రభుత్వ ప్రాథమిక





ఆరోగ్య కేంద్రం వైద్యశాలలో ప్రసవించిన ప్రతి పేద మహిళలకు సమాచారం అందుకున్న వెంటనే తల్లి బిడ్డ ఆరోగ్యం పోషక ఆహారం కొరకు ఆర్థిక సహాయం అందిస్తామని పేద మహిళలు ఎవరైనా ప్రసవించిన జీవనజ్యోతి ఆనంద నిలయం శాశ్వత నిత్య అన్నదాన ఆశ్రమ బృందం వారికి సమాచారం అందించాలని వెంటనే వారికి ఆర్థిక సహాయం అందిస్తామని జీవనజ్యోతి ఆనంద నిలయం ఆశ్రమం చైర్మన్ సుబ్రహ్మణ్యం స్వామి తెలిపారు.

# వాసవి సేవ అన్న ప్రసాద కమిటీ ఆధ్వర్యంలో ప్రతి శనివారం అన్నదానం





- **300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ కార్యక్రమం**

**జనసముద్రంన్యూస్, మే11,**
**కారంపూడి, పల్నాడు జిల్లా**
పల్నాడు జిల్లా మాచర్ల నియోజకవర్గం కారంపూడి పట్టణంలోని గాంధీ బొమ్మ సెంటర్లో గల శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం వద్ద దాతల సహాయంతో ప్రతి శనివారం శ్రీ వాసవి సేవా అన్న ప్రసాద కమిటీ పర్యవేక్షణలో 300 మందికి అన్నప్రసాద భోజనాలు అందించటం జరిగింది. ఈ వారం దాతలు 1.మిత్తింటి హరిప్రసాద్ ధర్మపత్ని అన్నపూర్ణ, 2.పాదర్తి హరి సంతోష్, 3.కొత్తపల్లి రఘు రామారావు ధర్మపత్ని దేవి, 4.తోకల శ్రీనివాసరావు(రాజధాని టైలర్స్) ధర్మపత్ని మంగమ్మ, 5.షేక్ దావుల్లా, 6.బొల్నేడిశ్రీనివాసరావు (లేటు) ధర్మపత్ని పద్మావతి, వీరందరూ కలిసి 300 మందికి అన్నప్రసాద భోజనాల పంపిణీ సహాయం చేయడమైనది. ఈ నారాయణ సేవా కార్యక్రమంలో అన్నప్రసాద కమిటీ ఫౌండర్: భవిరిశెట్టి రామారావు, అన్నప్రసాద మహిళా కమిటీ సభ్యులు చిన్ని లక్ష్మి, మాడిశెట్టి పుష్పలత, భవిరిశెట్టి సీతామహాలక్ష్మి, పల్లా భాను తేజ,గుండా మహేశ్వరి, చిన్ని అనంతలక్ష్మి, చింతల శారద, సువర్ణ, సూరే ధనలక్ష్మి తదితరులు ఈ నారాయణ సేవా కార్యక్రమాలు పాల్గొన్నారు.

# మురళీ నాయక్ సేవలు మరువలేనివి

**పుల్లల చెరువు,మే11.**
**జనసముద్రం న్యూస్.**
భారత వీర జవాన్ మురళి నాయక్ దేశానికి చేసిన సేవలు మరువలేని వని పలువురు కొనియాడారు.మండల కేంద్రమైన పుల్లల చెరువులో ఆర్మీ జవాన్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలంలోని క ల్లి తండా కు చెందిన మురళి నాయక్ భారత్ పాకిస్థాన్ కు జరిగిన యుద్ధం లో ప్రాణాలొడ్డాడని వారన్నారు.దేశం కోసం తమ ప్రాణాలను అర్పించిన అమరవీరుల ను



స్మరించుకోవడం మన బాధ్యత అన్నారు.భారత దేశం జిందాబాద్,జోహార్ అమరవీరులకు నినాదాలు మిన్నుముట్టాయి.ఈ కార్యక్రమంలో గ్రామస్థులు పాల్గొన్నారు.

# రవితేజ హాస్పిటల్ యాజమాన్యానికి శుభాకాంక్షలు తెలిపిన యాగంటి మల్లిఖార్జున రావు



**జనసముద్రం న్యూస్, మాచర్ల మే11**
రవితేజ హాస్పిటల్ స్థాపించి ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తూ ఒక్క సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొని డాక్టర్ సుష్మిత గారిని డాక్టర్ శ్రీకాంత్ ని ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేసిన మాచర్ల మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లికార్జున రావు గారు..

**యాగంటి మాట్లాడుతూ**
సామాన్య రైతు కుటుంబ నుంచి వచ్చి ఉన్నతమైన చదువులు చదివినా డాక్టర్స్ సుస్మిత శ్రీకాంత్ గార్లు పుట్టిన గడ్డకు రుణం తీర్చుకోవాలని వెనుకబడిన మాచర్ల ప్రాంతాన్ని ఆధునికి వైద్యసేవలు అందించాలని రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ స్థాపించి అతి తక్కువ సమయం ప్రజల అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ మంచి పేరు పొందారు డాక్టర్స్ సుష్మిత శ్రీకాంత్ అని యాగంటి వెల్లడించారు... గతంలో మాచర్ల నియోజకవర్గం ప్రజలు చిన్న పాటి వైద్యానికి కూడా నరసరావుపేట,గుంటూరు నగరానికి వెళ్లి ఎక్కువ ఖర్చు పెట్టుకుని వైద్య సేవలు పొందేవారని లక్షలు బిల్లు ఖర్చు పెట్టే వాళ్ళమని వెల్లడించారు... కానీ మన మాచర్ల పట్టణంలో రవితేజ స్పెషాలిటీ ఏర్పడిన తర్వాత ఈ ప్రాంత ప్రజలకు అతి తక్కువ ఖర్చులతో వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటూ ప్రజల మన్ననలు పొందుతున్నారని డాక్టర్ సుష్మిత శ్రీకాంత్ అని వెల్లడించారు..ఎప్పటికప్పుడు వైద్యరంగంలో వస్తున్న అత్యాధునిక వైద్యాన్ని అందుపుచ్చుకొని, సాంకేతిక మరియు ఆర్టిఫిషియన్ ఇంటెలిజెంట్ ఉపయోగించే మన ప్రాంత ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ప్రజలకు సేవా భావంతో వైద్యసేవలు అందించాలని మిగిలిన డాక్టర్స్ ని కోరారు.అలాగే హాస్పటల్ నందు పనిచేస్తున్న స్టాఫ్స్ ను కూడా వైద్య సేవలు కోసం వస్తున్న మన ప్రజలతో సేవ భావంతో మెలిగి హాస్పిటల్ అభివృద్ధికి తోడ్పడి మంచి పేరు ఘాడించాలని స్టాఫ్ ని కోరారు, అలాగే కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఎన్టీఆర్ ఆరోగ్య శ్రీ పథకం కూడా రవితేజ హాస్పిటల్ కు తొందరలో (30 నుంచి 45 రోజుల్లో) అందుబాటులో వస్తుంది అని మన ప్రాంత ప్రజలందరూ ఉపయోగించుకోవాలని యాగంటి మల్లికార్జున రావు కోరారు..రవితేజ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ తొందరలో రవితేజ సూపర్ స్పెషాలిటీ హాస్పటల్గా అవతరించాలని యాగంటి మల్లికార్జున రావు మనస్ఫూర్తిగా వెల్లడించారు...

జనసముద్రం న్యూస్
ప్రతి అక్షరం జనం కోసం
ఆదివారం 11,05.2025

# ఐసిడిఎస్ ఆధ్వర్యంలో పందిళ్ళ పల్లె, మద్దిరేవుల లో మాతృ దినోత్సవ కార్యక్రమం

**లక్కిరెడ్డిపల్లి జనసముద్రం న్యూస్ మే 11**

లక్కిరెడ్డిపల్లి మండలం పరిధిలోని పందిళ్ళ పల్లె మరియు మద్దిరేవుల అంగన్వాడి కేంద్రాల నందు సిడిపిఓ వై పద్మావతి ఆధ్వర్యంలో మాతృ దినోత్సవ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో సిడిపిఓ పద్మావతి మాట్లాడుతూ అమ్మను మించిన దైవం లేదని ప్రతి బిడ్డకు మొదటి దైవం అమ్మేనని బిడ్డకు మొదటి గురువు, మరియు స్నేహితుడు కూడా అమ్మే అని ఆమె తెలియజేశారు ప్రతి తల్లి తమ బిడ్డల భవిష్యత్తు కోసం అహర్నిశలు కష్టపడుతూ బిడ్డ ల సుఖ సంతోషాలను కోరుకుంటుంది అటువంటి అమ్మకు మాతృ దినోత్సవ రోజు పిల్లల చేత అమ్మలకు పాదపూజ చేయించడం జరిగినది అలాగే అమ్మలందరికీ పిల్లల చేత మాతృ



దినోత్సవ శుభాకాంక్షలు చెప్పించడం జరిగినది తల్లి పేరు మీద చెట్లు నాటే కార్యక్రమం కూడా చేయించారు

ఈ కార్యక్రమంలో సిడిపిఓ వై పద్మావతి,



సూపర్వైజర్స్ లక్ష్మీదేవి, పులసమ్మ అంగన్వాడి వర్కర్లు సరస్వతి నాగ బసమ్మ, పిల్లలు,తల్లులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# నాణ్యత లేని రహదారి నిర్మాణం.. శిథిల స్థితి లో రోడ్లు





**జిల్లా ఇంచార్జి,జనసముద్రం న్యూస్ తేది 11:**

కొయ్యూరు మండలం పి. బాల రం గ్రామం కొత్త కొండమ్మ గుడి వద్దా నూతనముగా నిర్మాణం చేసిన రహదారి సంవత్సరము ఆరు నెలల లోపే సిమ్మెంటూ రహదారి శిదిలం నాణ్యత లేని



విధానం వలన ఐదు సంవత్సరాలకు ముందే రహదారి పాడైనా విధానం ప్రజా ధనం ఎంత వృధా ఆవుతుందో రహదారి చూడగానే అర్థం అవ్వాలి ఈ విషయంలో రహదారులశాఖ అధికారులు, క్వాలిటీ కంట్రోల్ అధికారులు, జిల్లా అధికారులు, రహదారులశాఖ మంత్రి పూర్తిగా రహదారినిర్మాణం చే పట్టిన కాంట్రాక్టు కూడా బాధ్యత వహించి ముందుస్తూ జాగ్రత్త తీసుకోని సిధి లమైన ప్రతి చోట బాగుచెయ్యాలని పత్రికా మూలముగా ప్రజలు ఆలోచన లు వెల్లడి చేశారు. త్వరగా బాగుచెయ్యాలని డిమాండ్. సర్వీస్, జీడి, ముక్కలు రహదారి లో ఎక్కువగా లోడిలు వేసి వ్యాపారం చేస్తున్న వారి పై సంబందించిన అది కారులుకఠిన చర్యలు తీసుకొని అరికట్టాలి. అని ప్రజలు కోరుతున్నారు. ఎందుకంటే రాత్రి పూట విపరీతంగా వాహనాలు తిరుగుతున్నాయి. పట్టించుకొనే నాధుడు లేడు. అక్రమ రవాణా కూడా జరుగు తున్న ట్లు ప్రజలు అనుమానం వ్యక్తము.

# చింతల పూడి ఎక్సైజ్ పరిధి లో నాటు సార స్వాధీనం

**జనసముద్రం న్యూస్**
**చింతలపూడి పరిధిని మే11**

చింతలపూడి ప్రొహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్ పరిధి లో చింతలపూడి మండలం లోని ప్రగడవరం గ్రామము లో రాబడిన విశ్వాసనీయ సమాచారము ప్రకారము నాటు సారాయి స్థావరాలు పై ఇస్తఫ్ ఎస్ ఏలూరు జి.పాండు రంగారావు సమక్షంలో ఇస్తఫ్ అధికారులు దాడుల నిర్వహించగా కాగిత నాగేశ్వర రావు అను వ్యక్తి వద్ద నుండి (10) లీటర్ల నాటు సారాయి ను స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయడమైనది, తదుపరి విచారణ లో అతనికి నాటు సారాయి సరఫరా చేసిన నాగిరెడ్డిగూడెం గ్రామానికి చెందిన దేశావతు బాలాజీ అను వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

అలాగే కావరపుకోట మండలం , గండిగూడెం గ్రామములో దాడులు నిర్వహించగా నక్కా వెంకమ్మ అను మహిళ వద్ద నుండి (5) లీటర్లు నాటు సారాయి స్వాధీన పరచుకొని కేసు నమోదు చేయడమైనది, తదుపరి విచారణ లో ఆమె కి





నాటు సారాయి సరఫరా చేసిన పాత గండిపూడెం గ్రామునకు చెందిన పింది కొండయ్ అను వ్యక్తి పై పరారీ కేసు నమోదు చేయడమైనది!

అలాగే ఈ రోజు డిప్యూటీ కమీషనర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ , ఏలూరు వారి ఆదేశాలు ప్రకారము , .జి.పాండు రంగారావు అధ్యక్షతన చింతలపూడి స్టేషన్ నందు నమోదు కాబడిన కేసులలో పట్టుబడిన నాటు సారయిను శాంపిల్ తీయగా మిగిలిన మొత్తం సారాయి మధ్యవర్తుల సమక్షములో పూర్తి గా ధ్వంసం చేయదమైనది!

ఈ దాడులలో ఇస్తఫ్ సి.ఐ ఆర్.సత్యవతి, ఎస్.ఐ.ఎండ్ ఆరిఫ్ , వారి సిబ్బంది , స్థానిక చింతలపూడిఎక్సైజ్ఎస్.ఐ.ఆర్.వి.ఎల్.నరసింహారావు,అబ్దుల్ ఖలీల్ , జె.జగ్గారావు మరియు సిబ్బంది పాల్గొన్నారు అని చింతలపూడి సి.ఐ.పి.అశోక్ తెలిపినారు!

# ఓ వైపు ఉప్పొంగే గర్వం.. మరోవైపు గుండెలు పగిలే బాధ

- **జవాన్ మురళీనాయక్ మరణం దేశంలో అందర్నీ కలచివేసింది**
- **ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్ స్పందన**
- **మురళీ కుటుంబానికి పరామర్శ.. 2లక్షల రూపాయల సాయం**
- **నేటి తరం యువతకు మురళీనాయక్ స్ఫూర్తిగా నిలుస్తారన్న సునీత, శ్రీరామ్**

**పుట్టపర్తి,జనసముద్రం న్యూస్,మే 11:-**

ఓ వైపు ఉప్పొంగే గర్వం.. మరోవైపు గుండెలు పగిలే బాధ..ప్రస్తుతం జవాన్ మురళీ నాయక్ మరణం ద్వారా కనిపిస్తున్న సందర్భాలు ఇవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత,ధర్మవరం నియోజకవర్గ టీడీపీ ఇన్ ఛార్జి పరిటాల శ్రీరామ్ అన్నారు. ఇండియా-పాక్ యుద్ధం నేపథ్యంలో వీరమరణం పొందిన జవాన్ మురళీ నాయక్ తల్లిదండ్రులను వారు పరామర్శించారు.శనివారం సాయంత్రం గోరంట్ల మండలం కల్లితాండాకు సునీత,శ్రీరామ్ వెళ్లి మురళీ నాయక్ చిత్రపటానికి నివాళులర్పించారు.అక్కడ గుండెలు పగిలేలా రోదిస్తున్న మురళీ తల్లిదండ్రులను వారు



ఓదార్చారు.మురళీ తల్లి మాట్లాడలేని పరిస్థితుల్లో ఉండగా తండ్రితో మాట్లాడారు.ఆ కుటుంబాన్ని ఓదార్చి 2లక్షల రూపాయల సాయం అందజేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ జవాన్ మురళీ నాయక్ తన మరణంతో దేశానికే కీర్తి తెచ్చాడని.ఆయన ధైర్య సాహసాల గురించి అంతా చెప్పుకునే స్థాయికి వెళ్లాడన్నారు.ఒక సైనికుడికి ఎన్ని అవార్డులు,రివార్డులు వచ్చినా.వీరమరణం కంటే గొప్ప అవార్డు లేదన్నారు. ఇండియా-పాకిస్థాన్ యుద్ధంలో మన దేశానికి రక్షణ కవచంలా నిలబడి ప్రాణాలు అర్పించి మురళీ ఉన్నత శిఖరాల్లో నిలిచాడన్నారు.

అయితే ఉన్న కొడుకుని పోగొట్టుకున్న ఆ తల్లిదండ్రుల ఆవేదనను ఎవరూ తీర్చలేమని మురళీ ఆత్మకు శాంతి కలిగేలా యావత్ భారతావణి కోరుకుంటోందన్నారు.మరోవైపు పరిటాల సునీత మాట్లాడుతూ మురళీ నాయక్ దేశం కోసం ప్రాణాలు అర్పించడం గర్వకారణమని. అయితే అదే సందర్భంగా తల్లిదండ్రులను చూస్తే వర్ణించలేని బాధ గుండెలకు తగులుతోందన్నారు.

25 సంవత్సరాలకే తన ప్రాణాన్ని దేశానికి అర్పించడం అన్నది ఎంతో గర్వ కారణమన్నారు. మురళీ తండ్రి కూడా తన కొడుకు దేశం కోసం ప్రాణాలు అర్పించాడని గర్వంగా చెబుతున్నారని. కానీ అదే సందర్భంలో ఉన్న ఒక్క కొడుకును కోల్పోవడాన్ని జీర్ణించుకోలేకపోతున్నారన్నారు. మురళీమరణందేశంలోయువతకుస్ఫూర్తిదాయకమని.అల్లరచిల్లరగా,బాధ్యత లేకుండా తిరుగుతున్న వారు మురళీ త్యాగాన్ని,ధైర్య సాహసాలను చూసి ఎంతో నేర్చుకోవాలన్నారు.మురళీ కుటుంబానికి ప్రభుత్వం కచ్చితంగా అండగా ఉంటుందన్నారు.




# అటవీ ప్రాంతంలో అక్రమాలకు అడ్డుకట్ట వేసేందుకు ప్రత్యేక చర్యలు: ఉప అటవీపరిధి అధికారి వెంకటరాజు

**జనసముద్రం న్యూస్ జిల్లా ఇంచార్జి,,మే11:**

అల్లూరి జిల్లా చింతపల్లి అటవీ డివిజన్ పరిధిలో అటవీ సంరక్షణను మరింత పటిష్టం చేసేందుకు అటవీ శాఖ ప్రత్యేక చర్యలు చేపట్టింది. డివిజనల్ అటవీశాఖాధికారి వై.వి. నరసింహారావు ఆదేశాల మేరకు, చింతపల్లి అటవీ పరిధి అధికారి బి. అప్పారావు సూచనలతో ఈ ప్రత్యేక కార్యాచరణ కొనసాగుతోందని ఉప అటవీ పరిధి అధికారి డి. వెంకటరాజు తెలిపారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అటవీ ప్రాంతంలో ఎటువంటి నేరాలు జరగకుండా నిరోధించేందుకు స్ట్రైకింగ్ ఫోర్స్‌తో కలిసి విస్తృతమైన భద్రతా చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ఇందులో భాగంగా, సిగినాపల్లి, గుర్రాలగొంది అటవీ ప్రాంతాల్లోని రంగురాళ్ల క్వారీలలో అక్రమ తవ్వకాలను అడ్డుకునేందుకు ప్రత్యేకంగా బేస్ క్యాంపును ఏర్పాటు చేశామన్నారు. అంతేకాకుండా, విలువైన టేకు తోటలను పరిరక్షించేందుకు, వాటిని అక్రమంగా తరలించకుండా నిరోధించేందుకు ముఖ్యమైన రహదారులపై, టేకు తోటల వద్ద రాత్రివేళల్లో స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బందితో గస్తీ ఏర్పాటు చేశామని తెలిపారు. వాహనాలను కూడా క్షుణ్ణంగా తనిఖీ చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

రాత్రివేళల్లోఅడవుల్లో అనుమానాస్పదంగా తిరుగుతూ




వన్యప్రాణులను వేటాడటం చట్టరీత్యా నేరమని డి వెంకటరాజు హెచ్చరించారు. ఎవరైనా అటవీ నేరాలకు పాల్పడితే, వారిపై అటవీ చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. మానవాళికి జీవనాధారమైన అడవులను సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని ఆయన ఉద్ఘాటించారు. అటవీ నేరాలకు సంబంధించిన సమాచారం ఏదైనా ఉంటే వెంటనే అటవీ అధికారులకు తెలియజేయాలని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అటవీ శాఖ అధికారులు, సిబ్బంది, స్ట్రైకింగ్ ఫోర్స్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# నేడు సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలు.



**పల్నాడు బ్యూరో జనసముద్రం న్యూస్, మే 11.**

కారంపూడి మండలంలోని పేట సన్నిగండ్ల గ్రామ శివారులోని సింగరుట్లలో వేంచేసిఉన్న లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం వేడుకలను ఆదివారం వ్యవస్థాపక ధర్మకర్త గుండాల. శ్రీనివాసరావు, కార్యనిర్వహణ అధికారి చపారపు. శివ నాగిరెడ్డి మరియు గ్రామ ప్రజలు, పెద్దల సహకారంతో రేపు ఘనంగా నిర్వహించనున్నారు.

సింగరుట్ల లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో ఉదయం తొమ్మిది గంటలకు నరసింహస్వామి హెూమం నిర్వహించనున్నారు. సాయంత్రం 6 గంటలకు కళ్యాణ మహెూత్సవం వేడుకలు నిర్వహించనున్నారు. అనంతరం దేవాలయంలో భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

సాయంత్రం 7గంటల నుండి సాంస్కృతి కార్యక్రమాలు ఏర్పాటు చేశారు. స్వామి వారి కల్యాణ మహెూత్సవం వేడుకల్లో మండలంలోని ప్రజలందరూ పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారి కోరారు.

# మదార్ సాహెబ్ కు శుభాకాంక్షలు తెలిపిన మధుబాబు

**జనసముద్రంన్యూస్,మే 11,మాచర్ల:**

మాచర్ల పట్టణ మున్సిపల్ చైర్మన్ గా నూతన బాధ్యతలు స్వీకరించిన మధార్ సాహెబ్ ని శనివారం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చిరుమామిళ్ళ మధుబాబు కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు.



# యుద్ధ వీరునికి ఘనంగా నివాళులు అర్పించిన నరసాపురం ప్రజలు



**దామరచర్ల మండలం.మే 11.**
**(జనసముద్రం న్యూస్):**

భారత్,పాకిస్తాన్ మధ్య జరుగుతున్నటువంటి యుద్ధంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ వీరమరణం చెందడంతో ఆ వీర జవాన్ కు మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో పార్టీలకు అతీతంగా సుమారు 80 నుంచి 100 మందితో క్యాండిల్స్ ప్రదర్శనతో భారీ ర్యాలీతో పాటు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు,ఇట్టి సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఒక మారుమూల గిరిజన తండాకు చెందిన గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ దేశ రక్షణలో భాగంగా అగ్ని వీర్ లో చేరి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పాకిస్తాన్ ఉగ్రవాదులను సుమారు ఐదు నుంచి పది మందిని చంపి తన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారత దేశం కోసం భరతమాత ముద్దుబిడ్డగా తన ప్రాణాలను అర్పించారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# యుద్ధ వీరునికి ఘన నివాళులు

**జనసముద్రం న్యూస్ చిలమత్తూరు (మే11)**

భారత్,పాకిస్తాన్ మధ్య జరుగుతున్నటువంటి యుద్ధంలో శ్రీ సత్యసాయి జిల్లాకు చెందిన మురళి నాయక్ వీరమరణం చెందడంతో ఆ వీర జవాన్ కు మండల పరిధిలోని నరసాపురం గ్రామంలో పార్టీలకు అతీతంగా సుమారు 100 నుంచి 120 మందితో క్యాండిల్స్ ప్రదర్శనతో భారీ ర్యాలీతో పాటు వారికి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ కార్యక్రమం నిర్వహించారు,

ఇట్టి సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ మారుమూల గిరిజన తండా చెందిన గిరిజన ముద్దుబిడ్డ మురళి నాయక్ దేశ రక్షణలో భాగంగా అగ్ని వీర్ లో చేరి తన ప్రాణాలు సైతం లెక్కచేయకుండా పాకిస్తాన్ ఉగ్రవాదులను సుమారు ఐదు నుంచి పది మందిని చంపితన ప్రాణాలను సైతం లెక్కచేయకుండా భారత దేశం కోసం



భరతమాతముద్దుబిడ్డగాతన ప్రాణాలను అర్పించారని అన్నారు.ఇట్టి కార్యక్రమంలో అన్ని పార్టీలకు సంబంధించిన గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# వీర జవాన్ మురళీ నాయక్ కి ఘన నివాళి



**నల్లమాడ,జనసముద్రం న్యూస్, మే 11:**

పాకిస్థాన్ సైన్యంతో పోరాడి, కాల్పుల్లో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ కి నల్లమాడ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు.

మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి మురళి నాయక్ అమర్ ర హై అంటూ నినాదాలు పలికారు.మురళీ నాయక్ చేసిన త్యాగం ఎన్నడూ మరచిపోలేమని,అతని తల్లి దండ్రులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.సరిహద్దులలో దేశ కోసం పోరాడుతున్న త్రివిధ దళాలకు మద్దతుగా యువత ఎప్పుడూ ముందుంటుందని అందరూ ఒకే గళంతో దేశ రక్షణ కోసం పని చేసే జవాన్లకు సంఘీభావం తెలిపారు.దేశాన్ని కాపాడుతున్న వారికి మద్దతుగా నిలవాలన్న సంకల్పం ప్రజలు అందురు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.

# బీటీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య





**జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా,మే 11 :**
యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం ధర్మారం కర్షల్ గడ్డ నుండి బిల్యా నాయక్ తండ వరకు బీటీ రోడ్డు పనులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల అయిలయ్య శంకుస్థాపన చేశారు. గిరిజన ప్రాంత వాసులు ఎన్నో రోజుల నుండి కలలు కంటున్న రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభించడం తో సంతోషం వ్యక్తం చేసారు.. తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సన్నబియ్యం వస్తున్నాయా అడిగిన ఎమ్మెల్యే కు మహిళలు బియ్యం వస్తున్నాయి.
చాలా బాగున్నాయని ఆనందం వ్యక్తం చేశారు.

# ముళ్ళ పొదల తొలగింపు







**జన సముద్రం న్యూస్ భీమారం మే 11:**
జాతీయ రహదారి 63 వెంబడి ఉన్న ముళ్లపదలను భీమారం ఎస్సై కే శ్వేత ఆధ్వర్యంలో శనివారం రోజున గ్రామపంచాయతీ సిబ్బంది చేత తొలగించారు, భీమారం ఎస్సై కే శ్వేత మాట్లాడుతూ భీమారం పోలీస్ స్టేషన్ పరిధిలో జోడు జోడు వాగుల వంతెన, హైవే రోడ్డు వద్ద సూచిక బోర్డులకు అడ్డంగా ఉన్న ముళ్లపదలను తొలగించడం జరిగిందని, రోడ్డు ప్రమాదాల ను తగ్గించడానికి రోడ్డుపై భారీకేడ్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు, వారి వెంట పోలీస్ సిబ్బంది కిరణ్, హోంగార్డ్ లక్ష్మయ్య, గ్రామపంచాయతీ సిబ్బంది ఉన్నారు

# పెద్దమ్మ తల్లి చేపల ఉత్పత్తిదారుల కంపెనీతో ఆర్థిక అభివృద్ధి సాధించాలి..
## ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే11:**
వినియోగదారుల కు నాణ్యమైన చేపలను విక్రయిస్తూ ఆర్థిక అభివృద్ధి సాధించాలని,చేపలకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ ఎస్ జయప్రకాష్ తెలిపారు.శనివారం కరీంనగర్ జిల్లా చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామ పరిధిలోని పెసరిపల్లెలో సుందరగిరి పెద్దమ్మ తల్లి చేపల ఉత్పత్తిదారుల కంపెనీ లిమిటెడ్ ను నాబార్డ్ సహకారంతో జన వికాస గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఫిషరీస్ ఔట్లెట్ క్లస్టర్ ఇంచార్జ్ఎస్జయప్రకాష్రిబ్బన్కట్ చేసిప్రారంభించారు. అలాగే లైవ్ ఫిష్,నాణ్యమైన చేపలు కొర్రమీను, రవ్వులు,బొచ్చేలు,బంగారుతీగచేపలనువిక్రయించనున్న



ట్లు పెసరి రాజు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫిషరీస్ ఎఫ్ పి ఓ సి ఈ ఓ పెసరి రాజు,ముదిరాజ్ సంఘం అధ్యక్షులు గందే సంతోష్, కొమురయ్య,పెసరు ఐలేష్, సదానందము,లింగయ్య,రెడ్డి మల్లేష్,రాజు,తదితరులు పాల్గొన్నారు.

# దేశ సైనిక కుటుంబాలకు అండగా మాజీ సైనికులు



**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి**
**జనసముద్రం న్యూస్ మే 11, మహబూబాబాద్ జిల్లా**
హర్ సైనిక్ ఘర్ తిరంగా దేశ సరిహద్దులో సైనికులు దేశ ప్రజలకు అండగా ప్రాణాలు పణంగా పెట్టి కుటుంబాలకు దూరంగా ఉన్న ఆ సైనికుల కోసం మనం ర్యాలీ చేయడం మన దేశ భక్తి అవుతుంది కావచ్చు,కాని ఆ సైనికుల కుటుంబాలను దర్శించి అట్టి కుటుంబాలకు భరోసా కల్పించారు

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సరిహద్దుల్లో ఉగ్రవాద సైన్యానికి చెమటలు పట్టిస్తున్న మన సైనికులకు పాదాభివందనాలు తెలియజేస్తూ వారంతా దేశ సరిహద్దుల్లో ఉంటే వారి కుటుంబ సభ్యులు బిక్కుబిక్కుమంటూ వారి నివాసులలో ఉండగా వారందరినీ మాజీ సైనికులు మేము ఉన్నాం అనే భరోసా ఇచ్చి ఓ సైనికులారా నీ బజారు/వాడ/గ్రామం/జిల్లా/రాష్ట్రం/దేశం నీ కుటుంబం కోసం ఉందనే ధైర్యం సైనికులకు ఇవ్వడం కోసం ప్రతీ సైనికుల ఇంటికి ఒక జాతీయ జండా కట్టడం భారత్ మాతాకి జై అని నినదించుఒకసంస్కరమంతుడిలక్షణం,ఒకసాంప్రదాయ మని బోడ మాల్సూర్ (సెర్విక్స్ పర్సన్) మా ఇంటికెళ్ళి నా యొక్క ఫ్యామిలీ,పిల్లల తో పాటు మహబూబాబాద్ జిల్లాసర్వీస్సోల్జర్స్,షేక్ షబ్బీర్,నరేందర్ కుటుంబాలకు, ధైర్యం ఇచ్చినందుకు కృతజ్ఞతలు తెలిపిన సైనికులు

# డిండిలో పత్రికా విలేకరుల నిరసన

**జనసముద్రం న్యూస్ మే 11: డింది :**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని విజయవాడలో సాక్షి ఎడిటర్ ధనుంజయ్ రెడ్డి ఇంటిపై ఏపీ పోలీసులు చేసిన దాడిని ఖండిస్తూ నల్లగొండ జిల్లా (గుండ్లపల్లి) డిండి మండల పత్రికా విలేకరులు శనివారం మండలకేంద్రంలోని జాతీయ రహదారిలోని రాజీవ్ గాంధీ చౌరస్తాలో నల్ల బ్యాడ్జీలు ధరించి,ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా కార్డెన్ సెర్చ్ పేరుతో ఎడిటర్ ఇంటిలో పోలీసులు సోదాలు చేయడం హేమమైన చర్య అని వారు పేర్కొన్నారు
.ప్రజా సమస్యలను వెలికితీయకుండా పోలీసులను అడ్డంపెట్టుకొనిప్రభుత్వాలుపత్రికాఎడిటర్లను,జర్నలిస్టుల ను నియంత్రించాలనుకోవడం అవివేకమని,పత్రికా



స్వేచ్ఛను అడ్డుకున్నవారికి తగిన గుణపాఠం తప్పదని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బల్మూరి సైదులు,కటికర్ల లింగమయ్య,దర్శనం విష్ణు, మహమ్మద్ ఖయ్యూం,అవుట మల్లేష్,బల్మూరి ఆంజనేయులు,గుద్దటి సాయి, కాసుల ఐలేష్ చారి,ఎంఏ ఖాదర్,జహంగీర్, మూడవత్ పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# ఫేక్ పోస్టు పెడితే జైలుకే

- పోరాపాటున చెసిన చర్యలు తప్పవు
- సామాజిక వ్యాఖ్యలపై ప్రత్యేక నిఘా




**జనసముద్రం న్యూస్ ప్రతినిధి తాండూరు (మే 11)**
సామాజిక మధ్యమాలలో భారత్-పాకిస్తాన్ మధ్య తీవ్ర ఉద్రిక్తలపై చాలా మంది పోస్ట్ లు చేస్తున్నారు.యుద్ధ సమయంలో నకిలీ పోస్టులు పుట్టుకొని వస్తున్నాయి ఈ క్రమంలో సోషల్ మీడియా పై పోలీస్ లు ప్రత్యేక నిఘా వ్యవస్తను ఏర్పాటు చేశారు.ఎవరైన తప్పు పోస్ట్ లు పెడితే చర్యలు తప్పవని హెచ్చరిస్తున్నారు.

# ఉన్నత చదువులు చదివినా ఉద్యోగాలు లేవుం

- ఇందిరమ్మ ఇల్లయినా మంజూరీ లేదు..
- డాక్టరేట్ పట్టా పొందిన నిరుద్యోగి ఆవేదన

**జనసముద్రం న్యూస్ కోహెడ మే 11**
**(కోహెడ ప్రసాదరావు )**
ఉన్నత చదువులు చదివిన ఉద్యోగం లేదని, చిరు వ్యాపారాల తో పొట్ట గడవడమే కష్టంగా ఉందని, కనీసం ఇందిరమ్మ ఇళ్లయినా మంజూరీ చేయాలని డాక్టరేట్ పట్టా పొందిన ఓ నిరుద్యోగ యువకుడి ఆవేదన ఇది. సిద్దిపేట జిల్లా కోహెడ మండల కేంద్రానికి చెందిన డాక్టర్ వేల్పుల శంకర్ ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేయాలని తన ఆవేదనను వ్యక్తం చేస్తూన్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తమ కుటుంబ ధైన్య స్థితికి స్పందించి ఇందిరమ్మ ఇల్లుమంజూరీ చేయాలని ఆయన వేడుకుంటున్నారు.



ఈ మేరకు రాష్ట్ర మంత్రి పొన్నం ప్రభాకర్ తో పాటు శనివారం స్థానిక ఎంపీడీవో కు వినతి పత్రం సమర్పించారు. ఎం ఏ వరకు చదువుకొని పీహెచ్డీ పట్టా పుచ్చుకున్న తనకు ఉద్యోగం రాలేదని అయినా వాచే రిపేర్ పని చేసుకుంటూ తాను, మరోవైపు కూలీ పని చేస్తూ తన భార్య కష్టపడుతూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. 40 ఏళ్ల కింద తన తండ్రి నిర్మించిన చిన్న పెంకుటిల్లు ఉందని, ప్రస్తుతం అది కొంత శిథిలావస్థకు చేరడం, తల్లిదండ్రు లు అన్నదమ్ములతో కలిసి నాలుగు కుటుంబాలు ఆ ఇంట్లో ఉండటం కష్టతరంగా మారిందని ఆయన ఆవేదన చెందారు. ఇందిరమ్మ ఇల్లు మంజూరీ చేయాలని కోరినా తనకు న్యాయం జరగడం లేదంటూ ఆయన ఆ వినతి పత్రంలో పేర్కొన్నారు. స్థానిక శాసనసభ్యులు రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ రవాణా శాఖ మాత్యులు పొన్నం ప్రభాకర్ స్పందించి తన కుటుంబ దీన పరిస్థితిని చూసి స్పందించి తనకు ఇల్లు మంజూరు చేయాలని ఆయన వేడుకున్నారు.

# శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయంలో దీక్ష తీసుకున్న వెయ్యి మంది స్వాములు

- భక్తులతో కిక్కరేసిపోయిన శ్రీ పంచముఖ ఆంజనేయ స్వామి ఆలయం...
- దిన దిన అభివృద్ధి చెందుతున్న పాము బండ పంచముఖ ఆంజనేయస్వామి ఆలయం...

**చిగురుమామిడి జనసముద్రం న్యూస్ మే 11:**
కరీంనగర్ జిల్లా చిగురుమామిడి పాంబండ శ్రీ స్వయంభూ పాంబండ పంచముఖ ఆంజనేయ స్వామి దేవస్థానం శనివారం ఆంజనేయస్వామి దీక్ష పరులతో పాటు,భక్తులతో కిక్కిరిసి పోయింది.
కోరిన కోరికలు తీర్చే ఈ ఆంజనేయ దేవస్థానంకు తెలంగాణలోని పలు జిల్లాల నుండి అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి వారి మొక్కులు చెల్లించుకోన్నారు. పంచముఖ ఆంజనేయ స్వామి వారిని దర్శించుకొని దాదాపు వెయ్యి మంది స్వాములు ఏక దశ మండల దీక్ష తీసుకున్నారు.భక్తుల రాకతో దినదినాభివృద్ధి చెందుతున్న ఈ ఆలయ ప్రాంగణంలో నూతనంగా



అన్నీ హంగులతో కూడిన దేవస్థానాన్ని నిర్మించారు. శ్రీశ్రీగురూజీ హుమేష్ స్వామి వారి చేతుల మీదుగా భక్తులు ఆంజనేయ స్వామి దీక్ష తీసుకున్నారు.అలాగే భక్తులు మాట్లాడుతూ పంచముఖ ఆంజనేయ స్వామిని దగర్శించుకోవడం ఆనందంగా ఉంది, కోరుకున్న కోరికలు తీర్చుడమే కాదు స్వామి దర్శనంతో అంతా మంచి జరుగుతుందని భక్తులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.
అలాగే ఈ నెల 22హనుమాన్ జయంతి,23న



నూతన ఆలయ విగ్రహ ప్రతిష్ట ఉందని,భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.స్వామి వారి సేవలో గురూజీ హుమేష్ స్వామితో పాటు తెరాల అమర్,సుంకరి శ్రీనివాస్,శివ క్రిష్ణ,సంతోష్, చిట్టంపెల్లి రాజు,స్వామి,లీట్టు బాల స్వామి,మార్కెట్ సాయి స్వామి,మారుతీ, వంశీ, బొట్టు స్వామి, చుక్క రాజు స్వామి, ప్రవీణ్, వేణు స్వామి, గణేష్ స్వామి, డబల్ స్వామి,అజిత్, రమేష్, రాహుల్ తదితర స్వాములు పాల్గొన్నారు.

# 13వ రోజుకు చేరిన కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ సమ్మె



**జనసముద్ర న్యూస్ , మే 11,**
**నర్సరావుపేట బీ పల్నాడు జిల్లా.**
విలేజ్ హెల్త్ క్లినిక్స్ లో గత 7 సంవత్సరాలుగా ప్రజలకు పంచాయితీ పరిధిలో ఆరోగ్య సేవలను అందిస్తున్న కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్స్ కు ఆర్థికంగా,అర్థికేతర సమస్యల పరిష్కారం,రావలసిన



బెనిఫిట్స్ కోసం చెప్పట్టిన సమ్మె 13వ రోజుకు చేరడం అయింది. డిమాండ్స్ అయిన 6 సంవత్సరములు ప్రతి చేసుకున్న సిహెచ్ ఓస్ లను రెగ్యులర్ చేయడం, ఎన్ హెచ్ ఎం 23% హైక్ అమలుచేయడం,ఇంక్రిమెంట్పాలసీ ప్రారంభించడం, ఈపీఎఫ్ఓ బెనిఫిట్ ను పునరుద్ధరించడం, ఎక్స్గ్రేషియా పాలసీ అమలు చేయడం,నిర్దిష్టమయిన జాబ్ చార్ట్ అమలు చేయడం మరియు ఇతర సమస్యలను వెంటనే పరిష్కరించాలని లేని పక్షంలో సమ్మెలు మరింత ఉధృతంగా రాష్ట్ర వ్యాప్తంగా చేపడతాంఅని ఏపీఎంసిఏ అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు.
అదే విధంగా సమస్యల పరిష్కారం కోసం గౌరవ హెల్త్ మినిస్టర్ గారి దగ్గరికి పోతే ,జాబ్ తీసేస్తాం ,మీరు కాంట్రాక్టు ఉద్యోగులు అని బెదిరింపు ధోరణిలో, సిహెచ్ ఓ ల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన మంత్రి మాటలను అసోసియేషన్ తరుపున ఖండిస్తున్నాం అని ,తన మాటలను వెంటనే వెనిక్కి తీసుకోవాలని, చర్చలు జరిపి తగు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
ఈ సమ్మె లో జిల్లా నాయకులు సాగర్,రాము, అనుపమ,మస్తాన్ పాల్గొన్నారు.

# యుద్ధభూమిలో ఒరిగిన ఆర్మీ జవాన్ మురళీ నాయక్ పోరాట పటిమ యావత్ దేశానికి గర్వ కారణం: వజ్రం నాయక్
## శ్రద్ధాంజలి ఘటించి, నివాళులర్పించిన ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్

**జనసముద్రం న్యూస్, మాచర్ల, మే 11, పల్నాడు జిల్లా**
భారత ఆర్మీ జవాన్, తెలుగుతల్లి ముద్దుబిడ్డ, సత్యసాయిజిల్లా, గోరంట్ల మండలం, కల్లితండా గ్రామానికి చెందిన మురళీ నాయక్ మృతి అత్యంత బాధాకరం అని శనివారం మాచర్ల పట్టణంలో ఎస్టీ సెల్ అధ్యక్షుడు వజ్రం నాయక్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల వెలిగించి నివాళులర్పించారు. దాయాది దేశం పాకిస్తాన్ జరిపిన కాల్పుల్లో వీరమరణం పొందిన మురళీనాయక్ ఈ దేశానికి అందించిన సేవలు తెలుగువారికే గర్వకారణం యుద్ధభూమిలో ఒలికిన మురళీనాయక్ రక్తం భరతమాత నుదిటన అద్దిన కస్తూరి తిలకం భరతమాత ఒడిలో, యుద్ధం చేస్తూ ఒరిగిన ఈ తెలుగు సైనికుడికి నా జోహార్లు. దేశం కోసం ప్రాణాలర్పించిన మురళీనాయక్ సేవలను ఈ దేశం, ఈ రాష్ట్రం మరచిపోదు అని



అన్నారు. మురళీనాయక్ మృతి పట్ల తీవ్ర సంతాపం, వారి కుటుంబ సభ్యులకు వజ్రం నాయక్ ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. దేశ రక్షణలో మురళి చూపిన ధైర్యసాహసాలు, పోరాట పటిమకు యావత్ దేశం గర్విస్తోందనీ యువ జవాన్ పేరు చరిత్రపుటల్లో చిరస్మరణీయంగా నిలిచిపోతుందని పేర్కొన్నారు. ఈ ఆపరేషన్, పహల్గామ్ దాడి బాధితులకు న్యాయం చేయడమే కాకుండా, దేశ ప్రజల ఆత్మగౌరవాన్ని, ధైర్యాన్ని ఇనుమడింపజేసింది" అని పేర్కొన్నారు. ఉగ్రవాద నిర్మూలనకు భారత సైనిక బలగాలు తీసుకుంటున్న అన్ని చర్యలకు తమ పూర్తి మద్దతు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇలాంటి క్లిష్ట సమయాల్లో భారతీయులందరూ ఏకతాటిపై నిలిచారని, దేశం మొత్తం సైన్యానికి అండగా ఉందని అన్నారు. ప్రస్తుత ఉద్రిక్త పరిస్థితుల నేపథ్యంలో, దేశ పౌరులందరూ ప్రభుత్వ మార్గదర్శకాలను, హెచ్చరికలను పాటించాలని సూచించారు. ఇలాంటి సమయాల్లోనే దేశ వ్యతిరేక శక్తులు పన్నే కుట్రలను సమర్థవంతంగా తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. జాతీయభద్రతనుపరిరక్షించుకోవడానికిపౌరులందరూ సమిష్టిగా కృషి చేయాల్సిన ఆవశ్యకతను ఆయన నొక్కిచెప్పారు.

# వీర జవాన్ మురళీ నాయక్ కు ఘన నివళులు అర్పించిన గిరిజన వాసులు

**చిలమత్తూరు,జనసముద్రం న్యూస్, మే 11:-**
పాకిస్థాన్ సైన్యంతో పోరాడి,కాల్పుల్లో వీరమరణం పొందిన శ్రీ సత్యసాయి జిల్లా గోరంట్ల మండలం కల్లి తండాకు చెందిన జవాన్ మురళీ నాయక్ కి నల్లమాడ యువత ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఘనంగా నివాళులు అర్పించారు.మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి మురళి నాయక్ అమర్ రహై అంటూ నినాదాలు పలికారు.
మురళీనాయక్చేసినత్యాగంఎన్నడూమరచిపోలేమని, అతని తల్లి దండ్రులకు ఆ భగవంతుడు మనో ధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.
సరిహద్దులలో దేశ కోసం పోరాడుతున్న త్రివిధ దళాలకుమద్దతుగాయువతఎప్పుడూముందుంటుంద



ని అందరూ ఒకే గళంతో దేశ రక్షణ కోసం పని చేసే జవాన్లకు సంఘీభావం తెలిపారు.
దేశాన్ని కాపాడుతున్న వారికి మద్దతుగా నిలవాలన్న సంకల్పం ప్రజలు అందురు ఈ కార్యక్రమంలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.



ఈ కార్యక్రమం వీరాపురం గిరిజన కాలనీ యువత ఆధ్వర్యంలో జవాన్ మురళి నాయక్ కు కొవ్వొత్తులతో మూర్తి,విష్ణు,మళ్ళీ, నవీన్, కాలనీ వసూలు నివాళి అర్పించారు.

Published by Rajeshwari Publications,D.No.4-3-99-1,Anantapur 515001 Rege: R.N.I.No APTEL/2021/16151 for Queries Contact us @ 94941 84136, janasamudram2021@gmail.com. Follow us on www.janasamudram.com,fb/janasamudram